లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
విలేఖరులు కావలెను
లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని 14 వ వసంతంలో
అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో
పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:363 గురువారం 26-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only

# రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు బ్లూప్రింట్

- ఈ ఏడాది జూలైకి వెలిగొండ తొలిదశ పూర్తి చేసి నీళ్లు
- మార్కాపురం జిల్లాతో దశాబ్దాల కల సాకారం.. రూ.50 కోట్లతో కలక్టరేట్
- జిల్లా ఏర్పడ్డాక తొలిసారి వెళ్లిన ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం
- గత పాలకులు ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమిచ్చేశారు
- వెలిగొండపై వైసీపీ డ్రామాలను ఎండగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన
- మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ కళకళ బహిరంగ సభా వేదికలో సీఎం



**మార్కాపురం, ఫిబ్రవరి 25:లక్ష్యం న్యూస్** ఈ ఏడాది జూలై నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిచేసి మార్కాపురం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుడిలా ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ రిబ్బన్ కటింగ్లు చేసి దొంగ నాటకాలు ఆడటం తమకు చేతకాదని సీఎం వ్యాఖ్యానించారు. వెనుకబాటుకు గురైన మార్కాపురం ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని సీఎం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనికోసం విశ్రాంత ఇంజనీర్లతో ఓ బృందాన్ని వేసి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు ఇచ్చే అంశంపై బ్లూ ప్రింట్ తయారు చేస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లెలో రూ.456 కోట్లతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రైతులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ...'గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటు ఇచ్చారు. అరకు మొదలుకొని ప్రకాశం వరకూ మంచి విజయం అందించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం, మదనపల్లి, పోలవరం ప్రాంతాలను జిల్లాలు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకున్నాను. ఇక్కడి ప్రజలు 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలు కు వెళ్లాల్సిన పని లేకుండా మార్కాపురాన్ని జిల్లా చేశాను. అన్యాయం జరిగిన మదనపల్లికి న్యాయం చేశా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. శంకుస్థాపనతో పాటు ప్రారంభించే అవకాశం నాకే వచ్చింది 1996,మార్చి 5న ఈ ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ప్రజల కష్టాలు కళ్లారా చూశాను. శ్రీశైలం నుంచి నీరివ్వమని ఇక్కడి ప్రజలు నన్ను కోరారు. ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాం. భగవంతుడు మళ్లీ నాకే అవకాశం ఇచ్చాడు. వెలుగొండను పూర్తి చేసి మీ జీవితాల్లో వెలుగులు తెస్తాను. రైతులను ఆదుకుంటాం. 2014-2019లో ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాం. ఈ ప్రాజెక్టు ద్వారా 4.35 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం. దీని వల్ల గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలకే కాకుండా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు కూడా నీరు అందుతుంది. 2019లో మనమే అధికారంలోకి వచ్చి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీరిచ్చేవాళ్లం. 2019-2024 మధ్య చీకటి రోజులు వచ్చాయి. గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ దొంగ నాటకాలు ఆడాడు. చీమకుర్తి, మార్కాపురం సభల్లో 2023లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కటింగ్ చేశాడు. ఇలా చేయడం మోసం కాదా. నేను చేయగలిగిందే చెబుతున్నాను. వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తికి రూ.9081 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు వ్యయం చేశాం. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేశాం. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశాం. ఇంకా రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపట్టాం. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశాను. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు కేవలం రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని రైతులకు పంగ నామాలు పెట్టారు. మంచి చేసిన వారికి అండగా నిలుస్తేనే ప్రజల జీవితాలు మెరుగు అవుతాయని ముఖ్యమంత్రి అన్నారు.

**రూ.1300 కోట్లతో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు**

అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. ఎక్కడ పేదలు ఉంటే అక్కడ నేను ఉంటాను. ఎన్నికల్లో చెప్పినట్టే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్ల కోసం ప్రతి ఏటా రూ.34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు రావాలని డ్వాక్రా సంఘాలు స్థాపించాను. ఈ ఏడాది లక్షమంది ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20,000 ఇస్తున్నాం. 2027లో పుష్కరాలకు ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. నల్లమల సాగర్ కు గోదావరి నీళ్లు ఇస్తాం. అది వచ్చేలోగా ఈ ఏడాది జూలై నాటికి నల్లమల సాగర్ పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తాం. ఈ ప్రాజెక్టు కోసం ఇంకా రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. గతేడాది హంద్రీనీవాపై శ్రద్ధ పెట్టాం. ఈ ఏడాది వెలిగొండ పై శ్రద్ధ పెట్టి ప్రజల జీవితాల్లో జలకళ తీసుకొస్తాం. హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. సీమతో పాటు మార్కాపురం, ప్రకాశం జిల్లాలను ఉద్యాన పంటలతో అభివృద్ధి చేస్తాం. మార్కాపురాన్ని ఉద్యాన పంటలకు కేంద్రంగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి. రూ.1300 కోట్లు వ్యయంతో నల్లమల సాగర్ నుంచి ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించే బాధ్యత తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రూ.50 కోట్లతో జిల్లా కలెక్టరేట్ నిర్మిస్తాం**

ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురాన్ని జిల్లాగా చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాం. మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్యలున్నాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏలో పెట్టారు. సర్వే రాళ్లపై వారి ఫోటోలు వేసుకున్నారు. మేము రాజముద్రతో పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు భద్రంగా తయారు చేయిస్తున్నాం. ఎవరైనా తప్పు రికార్డులు చేస్తే తాట తీస్తామని హెచ్చరిస్తున్నాను. మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ భవనానికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నాం.

## అసెంబ్లీ వేదికగా వైసీపీ పాపాలను
# బద్దలు కొట్టిన కూటమి

### మంత్రి కొలుసు పార్థసారథి



**మంగళగిరి లక్ష్యం న్యూస్**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఆ విషయాన్ని తట్టుకోలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిగట్టుకుని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోకి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు నేడు పూర్తికావస్తున్నాయి. రాజధాని లేని రాష్ట్రం అనే నిందను పోగొట్టి, ప్రజలందరూ మెచ్చే రాజధానిని నిర్మిస్తుంటే.. ప్రజల దృష్టిని మరల్చడానికి సాక్షి టీవీ, పేపర్లను వాడుకుని వైసీపీ నాయకులు సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారు. తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందనే విషయం చిన్నా పెద్దా అందరికీ తెలిసిపోయింది. పామాయిల్, కెమికల్స్ వాడి నెయ్యిని అపవిత్రం చేసిన విషయం సిట్ (౨౫౦), సీబీఐ విచారణల్లో తేలింది. ఇంత పాపం చేసినా భయం లేకుండా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం దారుణం. జగన్ మోహన్ రెడ్డి గారికి, వారి ముఖ్య నాయకులకు హిందూ సంప్రదాయాల మీద గానీ, దేవుడి మీద గానీ కనీస భక్తి లేకపోవడమే దీనికి కారణం. మీ దగ్గర నిజం ఉంటే, ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించండి. కానీ మీ మాటల్లో నిజం లేదు కాబట్టే అసెంబ్లీకి రాకుండా తాడేపల్లి ప్యాలెస్లో కూర్చుని ట్విట్టర్ ద్వారా, మీ సొంత మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారు. మీరు రేపు ప్రజల్లోకి వెళ్లి పోటీ చేసే పరిస్థితి కూడా లేదు, కేవలం తాడేపల్లి కుర్చీల కోసమే మీరు కొట్టుకుంటారని విమర్శించారు. నెయ్యి సేకరణపై కూడా వైసీపీ నేతలు అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నందిని డైరీ (ఖఫీఫీ)కి 40 లక్షల లీటర్ల ఆర్డర్ ఇచ్చాం. మొత్తం నెయ్యి అవసరంలో 62% నందిని, మదర్ డైరీల నుంచే సేకరిస్తున్నాం. మిగిలిన టెండర్లు ఇందాపూర్, సంఘం డైరీలకు దక్కాయి. ఎన్డీడీబీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ ఉన్న ల్యాబొరేటరీల పరీక్షల తర్వాతే నెయ్యిని అనుమతిస్తున్నాం. పదేళ్ల క్రితం ఉన్న ధరలకే ఇప్పుడు కూడా నెయ్యి రావాలని కోరడం మీ తెలివితక్కువతనానికి నిదర్శనం. మీ భారతీ సిమెంట్ వంటి ఇతర వస్తువుల ధరలు పెరిగినట్టే, నెయ్యి ధరలు కూడా పెరుగుతాయని తెలియదా? కల్తీ నెయ్యి తినడం వల్ల మీకు బుద్ధిమాన్యం వచ్చిందేమో అనిపిస్తోంది. భక్తుల నమ్మకాన్ని కాపాడటం కోసం భవిష్యత్తులో ఎటువంటి కల్తీకి తావులేకుండా టీటీడీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన 'స్టేట్ ఆఫ్ ఆర్ట్' ల్యాబొరేటరీని ఏర్పాటు చేశాం. ఇప్పుడు ప్రతి ట్రక్కు నెయ్యిని క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాతే లడ్డూ తయారీకి అనుమతిస్తున్నాం. భక్తుల నమ్మకాన్ని కాపాడటమే మా ప్రభుత్వ లక్ష్యం. రాజశేఖర్ రెడ్డి గారు ఏడుకొండలను దివ్యక్షేత్రంగా చేశారని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నేతలు.. అసలు విషయాన్ని దాచేశారు. 2005లో జీవో నెంబర్ 338 ద్వారా తిరుమల పరిధిని కేవలం రెండు కొండలకే పరిమితం చేయాలని చూసింది వాస్తవం కాదా? అప్పట్లో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో హిందూ సంఘాలు, తెలుగుదేశం పార్టీ పోరాటం చేయడం వల్లే, దిగివచ్చిన నాటి ప్రభుత్వం 2007లో మళ్ళీ ఏడుకొండలను కలుపుతూ జీవో ఇచ్చింది. ఈ చరిత్రను ప్రజలు మర్చిపోలేదు. హెరిటేజ్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదు. హెరిటేజ్ సంస్థ నాణ్యత విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో చెప్పడానికి నా జీవితంలో జరిగిన ఒక సంఘటనే ఉదాహరణ.

# ముఖ్యమంత్రి చంద్రబాబును
## మర్యాద పూర్వకంగా కలిసిన విక్కుర్తి.

అవనిగడ్డ ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు.వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన చంద్రబాబు నాయుడును బుధవారం విక్కుర్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో శ్రీనివాస్ కొద్దిసేపు మాట్లాడారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.వెలుగొండ ప్రాజెక్టు సందర్శనార్థం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో విక్కుర్తి శ్రీనివాస్ కొద్దిసేపు ముచ్చటించడం అవనిగడ్డ నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. తెలుగుదేశం



పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి రేసులో విక్కుర్తి శ్రీనివాస్ ముందంజలో ఉండడంతో, చంద్రబాబు, విక్కుర్తిల కలయిక కు ప్రాధాన్యత సంతరించుకుంది.

## గవర్నర్ కు ఘన స్వాగతం
# పలికిన కలెక్టర్



గుంటూరు, ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్: జిల్లాకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ చిన కొండ్రుపాడులో ఒక ప్రైవేట్ వైద్య కళాశాల గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొనుటకు విచ్చేశారు. వైద్య కళాశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.

## ఏపీ పర్యాటక రంగానికి
# మహర్దశ

- శాసనమండలిలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024-29తో 18 నెలల్లో రూ. 20,088 కోట్ల పెట్టుబడులు వచ్చాయని స్పష్టం

కేంద్ర పథకాల ద్వారా రూ.429.06 కోట్లు మంజూరు..తద్వారా రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని వెల్లడి
రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక సర్క్యూట్ లు, హోమ్ స్టేలు ఏర్పాటు చేశామన్న మంత్రి దుర్గేష్
శాసనమండలిలో ఎమ్మెల్సీ సోమువీర్రాజు అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలిచ్చిన మంత్రి దుర్గేష్
విపక్ష సభ్యుల తీరుపై మంత్రి దుర్గేష్ ఆగ్రహం.. పర్యాటక శాఖ వివరాలు పారదర్శకంగా పబ్లిక్ డొమైన్ లో ఉంచామని వివరణ..సరైన డీపీఆర్, బ్రాండింగ్ కంపెనీలతో వస్తే పార్టీలకతీతంగా సంపూర్ణ సహకారం అందిస్తామని హామీలి

**అమరావతి: లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ భారీస్థాయిలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన, స్పష్టమైన సమాధానం ఇచ్చారు.

లిఉపాధి మరియు పెట్టుబడుల వెల్లువ:లి

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 39,264 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించడం వల్ల గత 18 నెలల్లోనే రూ. 20,088 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, ఇది ఒక విప్లవాత్మక మార్పు అని ఆయన అభివర్ణించారు. ఇందులో రూ. 9,445 కోట్లతో సుమారు 7,348 గదుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో పర్యాటక రంగంలో వినూత్న మార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామన్నారు. అంతర్జాతీయ వేదికలపై ఏపీ బ్రాండ్ ను పెంపొందించేకు కృషి చేశామన్నారు.

# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఏపీ




- రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్గా ఏపీ నిలవబోతోంది
- మైనింగ్ మాత్రమే కాకుండా వాల్యూ యాడెడ్ చైన్ అభివృద్ధి చేయాలి
- బీచ్ శాండ్ మినరల్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం
-రేర్ ఎర్త్ మినరల్స్ వర్క్ షాపులో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర
- రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను వెలికితీసి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు..

**విజయవాడ ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్**

నోవాటెల్ హోటల్ లో ఏపీఎండీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ , శాశ్వత అయస్కాంతాలు ఆంధ్రప్రదేశ్లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం: అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్ లో రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి 'బీచ్ సాండ్ మినరల్స్' కీలకమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయమన్నారు.. రాష్ట్రాన్ని 'రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్'గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోందన్నారు. ఖనిజాల వెలికితీత నుండి తయారీ హబ్గా ఏపీ రూపాంతరం చెంది 'స్వర్ణాంధ్రప్రదేశ్' దిశగా అడుగులు వేస్తుందన్నారు.. శ్రీకాకుళం నుండి మచిలీపట్నం వరకు విస్తరించి ఉన్న విస్తారమైన తీరప్రాంతం ఖనిజ సంపదతో సమృద్ధిగా ఉందన్నారు. ముఖ్యంగా బీచ్ సాండ్ ఖనిజాలు కేవలం ఆదాయ వనరులు మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ (జుఎ), ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు వ్యూహాత్మక వనరులుగా మారాయని పేర్కొన్నారు. తన నియోజకవర్గం మచిలీపట్నంలో కూడా ఈ ఖనిజ నిక్షేపాలు గణనీయంగా ఉన్నాయని వెల్లడించారు.

గతంలో గనుల రంగం ఎదుర్కొన్న సవాళ్లను అధిగమిస్తూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పారదర్శకతను పునరుద్ధరించి సామర్థ్యాన్ని పెంచేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. మైనింగ్ను కేవలం ఆదాయ వనరుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వృద్ధిని నడిపించే ఇంజన్గా ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఖనిజ బ్లాకుల వేలాలను వేగవంతం చేయడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి పెట్టడం, సాంకేతికత ఆధారంగా పారదర్శకత పెంపు వంటి చర్యలు చేపట్టామన్నారు. ఇటీవలి ఫోర్బ్స్ నివేదిక ప్రకారం దేశపు పెట్టుబడులలో 25 శాతం ఆంధ్రప్రదేశ్కు రావడం రాష్ట్రంపై పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనమన్నారు. వాల్యూ చైన్ అభివృద్ధి, తయారీ హబ్గా ఏపీ కేవలం ఖనిజాల వెలికితీత (జు౯ఖుఞ్ఞఅశీఅ) కే పరిమితం కాకుండా, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి స్థాయి విలువ ఆధారిత వ్యవస్థను రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సహజ వనరులను వినియోగించి పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా మైనింగ్ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 16,600 హెక్టార్లలో విస్తరించి ఉన్న 16 రకాల ఖనిజ నిక్షేపాలను గుర్తించామని, కేంద్ర బడ్జెట్లో రాష్ట్రాన్ని 'రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్' అభివృద్ధి కోసం గుర్తించడం గర్వకారణమన్నారు. రాష్ట్ర మైనింగ్, తయారీ రంగాలను బలోపేతం చేసి సంస్కరణలకు ప్రోత్సాహం అందిస్తున్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. బాధ్యతాయుతమైన మైనింగ్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల స్థాపన వంటి అంశాలను సమగ్రంగా కలుపుకుని పూర్తి స్థాయి పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ను అంతర్జాతీయ స్థాయిలో మైనింగ్ హబ్గా నిలబెట్టగలమని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్డీఓ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా. జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు.

# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఏపీ






(మొదటిపేజీ తరువాయి )

స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని సతీష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక విధాన స్థిరత్వం, స్పష్టమైన మార్గదర్శకాలు అందుబాటులో ఉంటాయని ముఖేష్ కుమార్ మీనా భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ.. పెట్టుబడిదారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్ర ప్రదేశ్ కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణయాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశ్రమల వాతావరణాన్ని రాష్ట్రంలో ఏర్పరచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు.ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. శాస్త్రీయ తవ్వకాలు, సమర్థవంతమైన ఖనిజ ఉత్పత్తులను వేరు చేసే యూనిట్లు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ముడి ఖనిజాల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వరకు ఏపీఎండీసీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. కేంద్ర క్రిటికల్ మినరల్స్ మిషన్ డైరెక్టర్ అనీష్ పాండే వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ... వ్యూహాత్మక ఖనిజాల కోసం ₹7,280 కోట్ల కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు చేశామన్నారు. ప్రస్తుతం ఐఆర్ఈఎల్ మాత్రమే ప్రధాన సరఫరాదారుగా ఉందని, అయితే డిమాండ్‌కు అనుగుణంగా ఏపీఎండీసీ వంటి మరిన్ని సంస్థలు ఈ రంగంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రస్తుతం గ్రాఫైట్, టైటానియం, జిర్కోనియం వంటి ఖనిజాల ఉత్పత్తి జరుగుతోందని, రాబోయే సంవత్సరాల్లో లిథియం డిమాండ్ 6 నుండి 8 రెట్లు, కోబాల్ట్ డిమాండ్ 3నుండి 5 రెట్లు పెరుగుతుందని అంచనా ఉందన్నారు. ఎంఎండీఆర్ చట్ట సవరణ ద్వారా భారతీయ కంపెనీలు విదేశాలలో కూడా ఖనిజ అన్వేషణ చేసేందుకు మార్గం సుగమమైందన్నారు. దీనిలో భాగంగా అర్జెంటీనా, ఆస్ట్రేలియాతో ఇందుకోసం ఒప్పందాలు జరిగాయన్నారు. అక్టోబర్ 2025లో ₹1,500 కోట్లతో రీసైక్లింగ్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ఏడాదికి 2.7 లక్షల టన్నుల వ్యర్థాలను రీసైకిల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశీయ తయారీని ప్రోత్సహించడానికి క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్‌కు అవసరమైన యంత్రాల దిగుమతిపై కస్టమ్స్ డ్యూటీని రద్దు చేశామన్నారు. జీఎస్ఐ, ఇతర సంస్థల ద్వారా ఇప్పటికే 1,000 మందికి పైగా శిక్షణ ఇచ్చామన్నారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను ఆబలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.వర్క్ షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది. కార్యక్రమంలో జాతీయ స్థాయి శాస్త్రవేత్తలు, ఎమ్ఎస్ఎమ్ఈ పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

# మచిలీపట్నం లో భారీ చోరీ.

**- మచిలీపట్నం చిలకలపూడి సర్కార్ తోట ప్రాంతంలో ఉపాధ్యాయురాలు మార్క్ రేట్ ఇంట్లో భారీ చోరీ..**
**- దాదాపు 50 తులాలు బంగారం, 1,40,000 నగదు చోరీ చేసిన దుండగులు.**







**మచిలీపట్నం ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్**

వివరాలు ప్రకారం గుడ్లవల్లేరు మండలం కౌతరం ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న నిమ్మగడ్డ మార్క్ రేట్ బుధవారం ఉదయం తన నివాసానికి తాళాలు వేసుకొని పాఠశాలకు వెళ్ళింది. ఇంటిలో ఎవరు లేకపోవడంతో ఇంటి తలుపులు పగల కొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఉర్దూ పాఠశాలకు రంజాన్ మాసం కావడంతో ఉర్దూ పాఠశాలకు మధ్యాహ్నం సెలవు ప్రకటించడంతో ఉపాధ్యాయురాలు ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటంతో ఉపాధ్యాయురాలు ఇంట్లో చోరీ జరిగిందని నిర్ధారించి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. చిలకలపూడి పోలీసులు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్లతో దర్యాప్తు చేస్తున్నారు. చోరీ కాబడిన విలువ భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. దాదాపు 50 తులాల బంగారం, 1,40,000 నగదు చోరీ జరిగినట్లు బంధువులు తెలిపారు. చోరీ కాబడిన బంగారం విలువ దాదాపు 50 లక్షల పై మాటేనని స్థానికులు తెలిపారు.

# రూ.2.44 కోట్లతో ఐదు రోడ్లు మంజూరు

- మోపిదేవి మండలంలో మూడు రోడ్లకు రూ.1.46లక్షలు
- చల్లపల్లి మండలంలో రెండు రోడ్లకు రూ.98 లక్షలు
- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ:లక్ష్యం న్యూస్** రూ.2.44 కోట్లతో నాలుగు ప్రధాన రహదారులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ-2.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ నాలుగు రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మోపిదేవి మండలం మోపిదేవి-వెంకటాపురం ప్రధాన రహదారి 0.0 కిలోమీటర్ నుంచి 2.0 కిలోమీటర్ వరకూ రూ.48 లక్షలు, 2.0కిలోమీటర్ నుంచి 3.9 కిలోమీటర్ వరకూ రూ.49 లక్షలు మొత్తం 3.9 కిలోమీటర్లు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.97 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. మోపిదేవి వద్ద జాతీయ రహదారి-216 నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వివరించారు. చల్లపల్లి మండలంలో నడకుదురు గ్రామ పంచాయతీ పరిధిలోని రాముడుపాలెం గ్రామ ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు, నాదెళ్లవారిపాలెం రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు.

# జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన మరుగు దొడ్లు, మంచినీటి సదుపాయాల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన మరుగు దొడ్లు, మంచినీటి సదుపాయాల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.**

**మచిలీపట్నం ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్**



మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి వివిధ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 2900 నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు 2101 పూర్తి చేశారని మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు.అలాగే 490 సామాజిక పారిశుధ్య సముదాయాలు మంజూరు కాగా అందులో 184 సముదాయాలు పూర్తయ్యాయని మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రే వాటర్ మేనేజ్మెంట్ కింద మంజూరైన 768 మేజిక్ డ్రైన్ల నిర్మాణపు పనులను వెంటనే మొదలు పెట్టాలన్నారు.అంగన్వాడి కేంద్రాలలో 61 మరుగుదొడ్లు, మంచినీటి నిర్మాణం పనులు మంజూరు కాగా అందులో 13 పూర్తి కాగా 36 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వాటిని కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు.వర్షపు నీటి నిల్వ కోసం 702 నిర్మాణ పనులు మంజూరు కాగా అందులో ఇప్పటివరకు 672 పనులు పూర్తయ్యాయన్నారు.ఎంపీ లాడ్స్ కింద 19 అభివృద్ధి పనులు మంజూరు కాగా అందులో 14 పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు.పీఎంఏజీవై పథకం కింద 6 పనులు మంజూరు కాగా అందులో 4 పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తి చేయాలన్నారు.సి ఎస్ ఆర్ నిధులు 9 కోట్ల రూపాయలతో 56 పనులు మంజూరు కాగా అందులో 39 పనులు పూర్తయ్యాయని మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో జలజీవన్ మిషన్ కింద 455 పనులు మంజూరు కాగా అందులో ఇప్పటివరకు 95 పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు కూడా సత్వరమే పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ సోమశేఖర్, డి ఈ ఈ లు నటరాజు, సుధాకర్, సత్యనారాయణ పలువురు ఏఈలు పాల్గొన్నారు.

# రఘునందన్, గూడెంల మధ్య చీకటి ఒప్పందాలు

## - రఘునందన్ రావు నిన్ను ఓడిస్తాం

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సవాల్

**గడ్డపోతారం ఫిబ్రవరి 25 ( లక్ష్యం ప్రతినిధి )**






గడ్డపోతారం మున్సిపల్ రఘునందన్ రావు ది దిష్టిబొమ్మ దహనంబీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముదిరాజ్ ఓట్లతో గెలిచి. అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులను అణచివేస్తున్నారని తెలంగాణ ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్ లను రాజకీయంగా ఎదగకుండా చేస్తున్న రఘునందన్ రావును రాబోయే ఎన్నికల్లో ఓడిస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తెలంగాణ ముదిరాజ్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు మాట్లాడారు. పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ """ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో రఘునందన్ రావు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో నీలం మధు భార్య నీలం కవిత మున్సిపల్ చైర్ పర్సన్ కాకుండా రఘునందన్ రావు ఎక్స్ అఫీషియో ఓటును బీఆర్ఎస్ పక్షాన వినియోగించాడని గుర్తు చేశారు. ముదిరాజ్ బిడ్డను అణచివేశారని మండిపడ్డారు. ముదిరాజ్ నేత నీలం మధు ఎదుగుదలను చూసి రఘునందన భయపడుతున్నారని అన్నారు. అందుకే వారి కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బతీసేందుకు బీఆర్ఎసు అమ్ముడుపోయారని విమర్శించారు.

ముదిరాజ్లను అణచివేసే కుట్రలు

నీలం మధు ఎదగకుండా ప్రయత్నాలుఇస్నాపూర్ లో కవితను గెలవనీయలేదు ముదిరాజ్లు అంటే కోపం ఎందుకు?భవిష్యత్తులో రఘునందన్ను ఓడిస్తాం ఆయన ఎప్పటికీ కేసీఆర్ మనిషే బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలి లేదంటే బీజేపీ నేతలను అడ్డుకుంటాం ముదిరాజ్ సమన్వయ కమిటీ వార్నింగ్ రాష్ట్రవ్యాప్త ఆందోళన నాలకు రెడీ అన్నారు మరి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూర్ పటేల్ మాణిక్యరావు. కిష్టయ్య పల్లి 15వ వార్డు కౌన్సిలర్ సంధ్యయ గారి ఇంద్రసేనబొల్లారం జైపాల్ రెడ్డి సుంకర బోయిన మహేష్ కడారి కృష్ణమోహన్ పుట్టి భాస్కర్ ఆది ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ యువకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కుంచవరం మరియు దంతులూరు గ్రామముల నందు కొత్తగా నిర్మాణం జరుగుతున్న పంచాయతీ భవనాలను వీక్షించిన సెంట్రల్ టీమ్

కొల్లిపర ఫిబ్రవరి 25 (లక్ష్యం న్యూస్)

మండలంలోని కుంచవరం మరియు దంతులూరు గ్రామాల్లో కొత్తగా నిర్మాణం చేపట్టిన పంచాయతీ భవనాలను ఈరోజు వీక్షించిన సెంట్రల్ టీమ్ అడిషనల్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు గుంటూరు నందు డిపిఆర్సి బిల్డింగు సందర్శించి తదుపరి బిల్డింగ్ ప్రాంగణంలో మొక్కను నాటడం జరిగినది తదుపరి వెంగలపాలెం సచివాలయంలో పన్నుల చెల్లింపు గురించి ప్రత్యక్షంగా గ్రామ ప్రజల వద్ద నుండి పనులు సేకరణ ఏ విధంగా చేస్తున్నారనేది పరిశీలించారు అలాగే కొల్లిపర మండలం లోని జిపి బిల్డింగ్స్ ను పరిశీలించినారు ఈ కార్యక్రమానికి గౌరవనీయులు పంచాయతీరాజ్ కమిషనర్ , జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా పరిషత్ సీఈవో , ప్రాజెక్ట్ డైరెక్టర్ డిడబ్ల్యుఎమ్ఎ, డిపిఓ గారు, పి ఆర్ ఎస్ ఈ , మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక



# ప్రతి ఇల్లు సూర్య వెలుగుతో విరాజిల్లాలి - కలెక్టర్





బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్: సూర్య ఘర్ యూనిట్ల స్థాపనలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. సౌర విద్యుత్ తో ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, పురోగతి కనిపించాలన్నారు. 24,620 సూర్య ఘర్ యూనిట్లు స్థాపించాలన్నారు. నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధిని చేకూర్చాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వేగంగా పని చేయాలని సూచించారు.జిల్లాలోని రైతులు పండించిన పంటలను గోదాముల్లో దాచుకోవడానికి గోదాములను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు 45 గోదాములు మంజూరు కాగా, అందులో 20 గోదాములు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. 15 గోదాముల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయన్నారు. మిగిలిన గోదాములకు స్థలములు లేక పోవడంపై ఆరా తీశారు. వేరొక గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలలో స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. రైతు సహకార సంఘాలకు మేలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సహకార శాఖ, మార్కెటింగ్ శాఖలు సంయుక్తంగా క్షేత్ర పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఆయా గ్రామాలలో ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా మొదలుపెట్టిన పైప్ లైన్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని, నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. వేటపాలెం, చిన్నగంజాం తదితర మండలాలలో మొదలైన పనులు ఏప్రిల్ 15వ తేదీన పూర్తి చేయాలన్నారు. నిజాంపట్నం నిర్మల్ నగర్ లో రూ.1.20 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా పర్యవేక్షించాలన్నారు. చిన్నగంజాం మండలంలో రూ.రెండు కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులు ఏప్రిల్ లోగా పూర్తి చేయాలన్నారు. రూ.3.22 కోట్లతో తాతావారిపాలెం రహదారి పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రూ.29 లక్షలతో వన్ స్టాప్ సెంటర్ సఖి కేంద్రాన్ని మంజూరు చేయగా ఆరు నెలలైనా ప్రారంభించకపోవడంపై సంబంధిత డిఈ ని మందలించారు. రూ.10 లక్షలతో బాలసదన్ భవన నిర్మాణ పనులను మార్చి 15వ తేదీకి పూర్తి చేయాలన్నారు. శిశు గృహంలో మరమ్మతు పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. 73 అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేము రాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, భూగర్భ గనులశాఖ అధికారి ఫణి కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, ఆర్ అండ్ బి డీఈ అరుణకుమారి, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధామాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంపై గత పాలకుల నిర్లక్ష్యం 43 వేల ప్రాణాలు బలిగొంది.

**- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి**
**- గత ప్రభుత్వంలో ఐదేళ్లలో 1,15,000 రోడ్డు ప్రమాదాలు జరిగాయి.**
**- రోడ్ల అభివృద్ధికి గతపాలకులు మొక్కుబడిగా రూ.10కోట్లు కేటాయించారు.**
**- అమరావతి అనంతపురం ఎక్స్ ప్రెస్ వేసహా రాష్ట్రంలోని ప్రధాన రోడ్లను గాలికి వదిలేశారు.**
**- కూటమిప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే రాష్ట్రంలోని రోడ్లను గుంతలరహితంగా మార్చింది.**
**- తాజా బడ్జెట్లో రోడ్ల అభివృద్ధికి రూ.9,900 కోట్లు కేటాయించి ప్రజాభద్రతకు అత్యధిక ప్రాధాన్యమిచ్చింది.**
**- చిలకలూరిపేట-నరసరావుపేట రోడ్డు విస్తరణ చేపట్టాలి.**
**- ఎన్ హెచ్ 16 బైపాస్ మొత్తం పూర్తయితేనే ప్రజల సమస్యలు తీరతాయి.**
**- జాతీయ రహదారి 167 ఏ నిర్మాణ టెండర్లు పిలిచారు.పనులు ప్రారంభించలేదు.**
**- శాసనసభలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట ఫిబ్రవరి - 25 (లక్ష్యం న్యూస్) గత పాలకులు గుంతలమయంగా మార్చిన రాష్ట్ర రోడ్లను కూటమిప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే గుంతలరహితంగా తీర్చిదిద్దిందని, తాజా బడ్జెట్ లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.9,900 కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారుబుధవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్ & బీ రోడ్ల దుస్థితి ప్రజల కష్టాలు అనే అంశంపై ప్రత్తిపాటి మాట్లాడారు. గత ప్రభుత్వపాలనలో ఐదేళ్లలో 1,15,000 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, 43వేల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇంత ప్రాణనష్టం జరిగినా నాటి పాలకులు రహదారుల నిర్మాణానికి కేవలం రూ.10 కోట్లే కేటాయించి చేతులు దులుపుకున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6,534 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మాణానికి ఏఐఐబీతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా జగన్ రద్దు చేశారని చెప్పారు. అమరావతి అనంతపురం ఎక్స్ ప్రెస్ వే, అమరావతి రింగ్ రోడ్ నిర్మాణం సహా రాష్ట్రంలో దెబ్బతిన్న 30 వేల కిలోమీటర్ల రహదారుల దుస్థితికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్లకు మహర్దశ..**

కూటమిప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలోని రోడ్లకు మహర్దశ వచ్చిందని, చంద్రబాబు నాయకత్వంలో రోడ్లు బాగా నిర్మిస్తారని ప్రజల్లో నానుడి ఉందని, ఈ పరిస్థితుల్లో నిధుల కొరత ఉన్నా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రంలో రూ.70వేల కోట్లకు పైగా హైవేపనులు జరుగుతున్నాయన్నారు. బడ్జెట్ లో కేటాయింపులు చూస్తే రాష్ట్రంలో ఎక్కడా గుంతలనేవి లేకుండా రోడ్లు ప్రజలకు అందుబాటులోకి వస్తాయనే నమ్మకం ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రధాన మార్గాలైన రోడ్ల నిర్మాణంపై కూటమిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.

**అధిక లోడు వాహనాలు తిరిగే రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక డీపీఆర్ లు**

భారీ బరువులు ఉన్న వాహనాలు తిరిగే మార్గాల్లోనే ఎక్కువగా రోడ్లు దెబ్బతింటున్నాయని, అధిక లోడు వల్ల కొత్త రోడ్లు వెంటనే పాడైపోతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. అందువల్ల అటువంటి వాహనాలు తిరిగే రోడ్లు రెట్టింపు నాణ్యతతో, అధిక లోడును తట్టుకునేలా నిర్మించాలని ప్రత్తిపాటి సూచించారు. ఆ విధమైన రోడ్ల నిర్మాణ వ్యాల్యుయేషన్ ను కూడా పెంచాలన్నారు. ఆ విధమైన రోడ్లను ప్రత్యేక కేటగిరీగా విభజించి, వాటి నిర్మాణానికి ప్రత్యేక డీపీ ఆర్ లు తయారుచేస్తే బాగుంటుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యపై రహదారులు భవనాల శాఖ మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

**ఎన్ హెచ్ 167ఏ టెండర్లు పిలిచారు.. పనులు ప్రారంభం కాలేదు**

చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు ప్రధాన రోడ్లను విస్తరించాల్సి ఉందని, పెరిగిన ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, తనపై ఉందన్నారు. చిలకలూరిపేట నరసరావుపేట రోడ్డు విస్తరణ చేపట్టాలని, ఎత్తుకూడా పెంచాలని సూచించారు. ఎన్.హెచ్ 167 ఏ నిర్మాణానికి టెండర్లు పిలిచి ఇంకా పనులు ప్రారంభించలేదని, భూసేకరణకు సంబంధించిన పరిహారం ఇంకా అందలేదని, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు.

**చౌడవరం కొండవీడు రోడ్డుకు ముఖ్యమంత్రి కూడా సుముఖత వ్యక్తంచేశారు**

2019 ఫిబ్రవరిలో నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు చౌడవరం (ఎన్ హెచ్-16) నుంచి ప్రఖ్యాత పర్యాటక కేంద్రం కొండవీడు కోటకు 5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డును అనుసంధానించే ఈ రోడ్డు నిర్మాణం యొక్క ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వం వెంటనే దీన్ని పూర్తిచేయాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన కూడా సుముఖత వ్యక్తం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. అలానే నియోజకవర్గంలోని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్లుగా మార్చాలన్నారు. చిలకలూరిపేట కోటప్పకొండ (వయా నరసరావుపేట) మార్గంలో అధిక ట్రాఫిక్ ఉంటోందని, ముఖ్యంగా శివరాత్రి తిరునాళ్ల సందర్భంలో ఊహించన విధంగా ప్రజల తాకిడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ఈ రోడ్డు విస్తరణపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలన్నారు. ఓగేరు నుంచి గణపవరం బ్రిడ్జి వరకు వాగుపై రెండువైపులా నిర్మించాల్సిన డ్రెయిన్ల నిర్మాణం కూడా పెండింగ్ లో ఉందని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వానికి తెలియచేశారు. చిలకలూరిపేట వేలూరు మధ్య వరద తాకిడితో అధిక ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తిచేయాలన్నారు.

**ఎన్ హెచ్ 16 బైపాస్ మొత్తం పూర్తి యితేనే సమస్యలు తీరతాయి.**

2014-19లో కేటాయించబడిన ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి బైపాస్ నిర్మాణం పూర్తైందికానీ.. అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్లు, అండర్ పాసులు పూర్తి చేయాల్సి ఉందని ప్రత్తిపాటి తెలిపారు. భారత్ మాల పరియోజన కింద హైబ్రీడ్ యాన్యుటీ మోడ్ లో చేపట్టిన ఎన్.హెచ్ 16 బైపాస్ యొక్క నిర్మాణాన్ని సంపూర్ణం చేయాలని, అప్పుడే ప్రజల సమస్యలు తీరతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బైపాస్ నిర్మాణంలోని లోపాల వల్ల పట్టణంలోని కొన్ని ప్రాంతాలు నీటమునుగుతున్నాయన్నారు. అన్నింటికంటే ముందు జాతీయ రహదారి విస్తరణకు భూములిచ్చిన రైతులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

# మున్సిపల్ పరిదా! - పంచాయతీ పరిదా!



## శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.

**చిలకలూరిపేట,ఫిబ్రవరి - 25 (లక్ష్యం న్యూస్)**

శాసనమండలిలో బుధవారం ఉదయం శాసన మండల సభ్యులు మరి రాజశేఖర్ విలీనమైన మూడు గ్రామాల గురించి మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికలకు ముందు చిలకలూరిపేట మండలం లోని కొన్ని గ్రామాలను మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకువచ్చారు. అవి పసుమర్రు,మానుకొండవారిపాలెం,గణపవరం మూడు గ్రామాలు .ఈ గ్రామాలను మున్సిపాలిటీలో కలిపిన తర్వాత కొంతమంది మున్సిపాలిటీలో కలపడానికి వీల్లేదని కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లిన తర్వాత ఎన్నికలు జరిగినాయి.ఎన్నికలు లలో మున్సిపాలిటీ ఆ గ్రామాలను కలుపుకొని ఎన్నికలు జరిపారు. ఆ వార్డుల నుండి కొంతమంది కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ ఏ ఆర్థిక నిధులు ఆ గ్రామాలకు ఇవ్వలేదు. కారణం ఏమిటంటే అవి పంచాయతీలు గానే ఉన్నాయి ఇంకా పూర్తిగా మున్సిపాలిటీలో కలవలేదు హైకోర్టులో రిట్ పెండింగ్ ఉందని మున్సిపాలిటీ తెలిపింది. పంచాయతీ వారేమో మేము ఎన్నికలు జరపలేదు, మున్సిపాలిటీ వారు ఎన్నికల జరపమన్నారు కనుక మున్సిపల్ పరిపాలన జరుగుతుంది, కాబట్టి మేము పంచాయతీ నిధులు ఇవ్వమని వారు తెలిపారు. పంచాయతీలకు వచ్చే ఆర్థిక నిధులు వాటికి రావు,అలాగే మున్సిపాలిటీ కి వచ్చే ఆర్థిక నిధులు ఆ గ్రామాలకు రావు. ఈ విధంగా గడిచిన ఐదు సంవత్సరాలు ఏ రకంగా అభివృద్ధికి ఆ గ్రామాల్లో ఉంచుకోలేదు గడిచిన ఐదు సంవత్సరాలు ఏ రకమైన నిధులు రాక అభివృద్ధి జరగక ఆ గ్రామాల కు చాలా నష్టం జరిగింది.ప్రభుత్వం వారు ఇకనైనా ఇక్కడ ఎలా అయితే స్పెషల్ మెన్షన్ వేస్తామో అలాగే అక్కడ ఆ కోర్టులో కూడా స్పెషల్ మెన్షన్ వేసి ఆ కేసులు విచారణకు తీసుకువచ్చి వాటిని త్వరగా పరిష్కరించి అవి మున్సిపల్ పరిధిలో ఉంటాయా లేక గ్రామ పంచాయతీల పరిధిలోకి పంపిస్తారా అనేది పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ఆ గ్రామాలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి జరిగేలాగా సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నకు విజ్ఞాపన చేశారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



గుంటూరు, ఫిబ్రవరి 25 : ఇంటర్మీడియట్ పరీక్షలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. ఎన్.టి.ఆర్ స్టేడియం దగ్గరలో గల ఎస్.ఆర్ జూనియర్ కళాశాలలోను, అయ్యప్ప స్వామి ఆలయం దగ్గరలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో పరీక్షలు జరుగుతున్న తీరును గమనించారు. పరీక్ష కేంద్రాల్లో వసతులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత పాల్గొని వివరాలు తెలిపారు.

# వారాహి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా అధికారి



**కొల్లిపర ఫిబ్రవరి 25 (లక్ష్యం న్యూస్)**

మండలం పరిధిలోని కుంచవరం గ్రామంలోని శ్రీ వారాహిఅమ్మ వారి దేవాలయానికి బుధవారం పంచాయితీ రాజ్ జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ కుసుమ శ్రీదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమానికి ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాస్ బాబు నాగమల్లేశ్వరిదంపతులు, ఎస్.వి.యోగ కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య,ఎం.వి. రఘునాథ రావు, నరసయ్య, గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు.

# కొల్లిపరలో పెరిగిన అరటి గెలల ధరలు



కొల్లిపర ఫిబ్రవరి 25 (లక్ష్యం న్యూస్)

మండలంలోని కొల్లిపర మార్కెట్లో బుధవారం అరటి గెలల ధరలు భారీగా పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. శుభకార్యాలు మొదలు కావడంతో అరటి గెలులకు ధరలు పెరిగినట్లు తెలిపారు. ఈరోజు ధరలు కర్పూరం అరటి గల 700 నుండి 800 రూపాయలు వరకు పలుకుతుంది, చక్కర కేళి అరటి గెల 350 నుంచి 400 రూపాయలు వరకు పలుకుతుందని తెలిపారు. గెలల సైజును బట్టి ధరలలో హెచ్చుతగ్గులు ఉంటాయ తెలిపారు.

# తౌషిక్ మరణం - రౌండ్ టేబుల్ సమావేశం



కొండేపి ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్: సింగరాయకొండ పట్టణంలో విద్యార్థి తౌషిక్ మరణం పై విచారణ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పట్టణంలోని చైతన్య కోచింగ్ సెంటర్ నందు అనుమానస్పద పరిస్థితులలో అసువులు బాసిన విద్యార్థి తౌషిక్ మరణానికి సంబంధించిన విచారణను త్వరితగతంగా పూర్తిచేసి వాస్తవాలను వెలికి తీయాలని వారి కుటుంబానికి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సింగరాయకొండ లోని దాచూరి రామిరెడ్డి భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ హేతువాద సంఘం అధ్యక్షులు యం. కె. బేగ్ ఇంకా వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు,

## ఎస్టీ వర్గీకరణ కొరకు ధర్నా





విజయవాడ,తెనాలి, ఫిబ్రవరి 25 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) స్వాతంత్రం వచ్చినప్పటినుండి, నేటి వరకు యానాదులు అనాధలుగా జీవిస్తున్నారని, తమ ఎదుగుదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకోసం ప్రత్యేక యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని, మాట ఇచ్చారని, ఇచ్చిన మాట నెరవేర్చడంలో తాత్సారం జరుగుతున్నందున, నిరసన ద్వారా తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు, ధర్నా చేపట్టడం జరిగిందని, యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు చిన్న పెంచలయ్య అన్నారు. బుధవారం స్థానిక విజయవాడ ధర్నా చౌక్ లో ప్రకాశం జిల్లా యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి బాపట్ల బ్రహ్మయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పొన్నూరు అంకమ్మరావు, సారధ్య వహించగా, ప్రకాశం జిల్లా యానాది సంక్షేమ సంఘం నాయకులు కొమరగిరి మాల్యాద్రి, చేకూరి దుర్గాప్రసాద్ నేతృత్వంలో సుమారు 200 మంది మహిళలు నిరసన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నూరు అంకమ్మరావు మాట్లాడుతూ తమ జాతులు ఎక్కువమందికి చదువులు లేవని, పొలాల్లో ఏళ్ల తరబడి ఎలుక బుట్టలు పెట్టుకొని, తద్వారా వచ్చే ఆదాయంతో కొన్ని కుటుంబాలు జీవిస్తున్నాయని, అలాగే మరి కొన్ని కుటుంబాలు చాలీచాలని కూలీతో, కూలి పనులు చేసుకుని, అత్యంత దుర్భరంగా చూస్తున్నారని, అన్నారు. కొన్ని గ్రామాల్లో పనులు లేక వలస బాట పట్టి ఇల్లు ఊరు విడిచి పొరుగు గ్రామాలకు పయనమై వెళుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకి మైదాన ప్రాంతంలో ఉన్నా ! పేదరికాన్నే పెను వేసుకుని జీవిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం, తమ దయనీయమైన పరిస్థితులను, అర్థం చేసుకుని, ప్రత్యేక యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేసి, జనాభా దామాషా ప్రకారం తగిన నిధులు కేటాయించి, యానాదులను అభివృద్ధి చేయాలని, కోరారు. అలాగే గిరిజన వర్గీకరణ జరిపి, తమను ప్రత్యేకత తెగ గా గుర్తించి, విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని, ఆయన కోరారు. కార్యక్రమంలో యానాది సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షురాలు చేవూరి కృష్ణవేణి మాట్లాడుతూ గిరిజన తెగలలోని యానాది మహిళలు పూట గడవని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని, తమకు గౌరవం, గుర్తింపు లేకుండా పోయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుని తమను ఆదుకోవాలని, ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు చెంబేటి ఉష, పెద్ద ఎత్తున మహిళలు, రాష్ట్రంలోని పలు యానాది సంఘాల నాయకులు మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. గురువారం నెల్లూరు జిల్లా యానాది సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, పొన్నూరు అంకమ్మరావు తెలిపారు.



# కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ



**కొల్లిపర ఫిబ్రవరి 25 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈరోజు ఉమ్మడి గుంటూరు జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి రంగారావు సామాజిక ఆరోగ్య కేంద్రం, కొల్లిపరను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది . సామాజిక ఆరోగ్య కేంద్రం కొల్లిపర నందు ప్రతి రిపోర్టులను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది . గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సామాజిక ఆరోగ్య కేంద్రం కొల్లిపర ప్రగతి పథంలో ఉందని అదేవిధంగా డెలివరీస్ ని మెరుగుపరచాలని , ఆరోగ్య శ్రీ కేసులను మెరుగుపరచాలని సూచించడం జరిగింది. మరియు హాస్పటల్లో ఉన్న పేషంట్లతో మాట్లాడి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. హాస్పిటల్ నందు ఉన్న పేషెంట్లుకు ఇప్పుడు అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తిగా ఉందని డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి రంగారావు కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, స్టాఫ్ నర్సులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగింది.

# సజావుగా ఇంటర్ ఎగ్జామ్స్

## - కలెక్టర్ ఆకస్మిక తనిఖీ









బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్:
ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా బుధవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడారు. ఆకస్మికంగా పరీక్షా కేంద్రంలోకి వెళ్లిన ఆయన పరీక్షల తీరుతెన్నులు గదుల వెలుపల భద్రతను పరిశీలించారు. ఈ కేంద్రంలో 295 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, ఐదుగురు గైర్హాజరైనట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ బి తిలక్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా సాగుతున్నాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలన్నింటిలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సాధారణ ఇంటర్మీడియట్ విద్యార్థులతోపాటు ఓపెన్ స్కూల్ విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా ఆయా పరీక్షా కేంద్రాలలోనే పరీక్షలు జరుగుతున్నాయన్నారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఆయన వెంట బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా, తదితరులు ఉన్నారు.

# దివిసీమ అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ

**- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు**
**- ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి**





దివిసీమ అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి నారాయణ, మండలి వెంకట్రామ్, నాగాయలంక మండల జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, టీ.కొత్తపాలెం గ్రామ కూటమి నాయకులు వేములమడ హరిప్రసాద్, బండ్రెడ్డి వెంకట శేషగిరిరావు, భోగాది కరుణాకర్, తోట బుజ్జి, రేమాల నరసింహారావు, అద్దంకి లింగయ్య, అల్లపర్తి మోహన్ లాల్, తోట బుజ్జి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ఈ ప్రాంత పురోగతిలో కృష్ణారావు పాత్ర మరువలేనిది అన్నారు. వారి సేవలు స్మరించుకుంటూ దివిసీమ ప్రజలు ఏడాది పొడవునా శత జయంతి జరుపుకోవటం విశేషం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారేపాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, సిద్ధాబత్తుని హరినాథబాబు, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో ఘనంగా సింహాద్రి చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు







**- నిరుపేద మహిళలకు చీరలు రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ**
**- కార్యక్రమానికి విచ్చేసిన జడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, శివప్రసాద్**

**చల్లపల్లి:లిఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చల్లపల్లి మండల యూత్ నాయకులు వెనిగళ్ళ తారక జగదీష్ ఆధ్వర్యంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాద్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు చల్లపల్లి ప్రధాన సెంటర్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఐదు కిలోల కేకును జడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్ (శివ), పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోపిదేవి ద్వారకానాథ్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా, మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మీ, మండల ఎస్సీ సెల్ నాయకులు మెరుగు రమేష్, మైనార్టీ సెల్ నాయకులు నజీర్, మండల ఉపాధ్యక్షులు పాగోలు నాగ సీతారామరావు(ఫణి), చంద్ర చిన్నిబాబు, కొల్లూరు ముద్దు కృష్ణ తదితరులు కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సింహాద్రి చంద్రశేఖరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి రొట్టెలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస మండల కన్వీనర్ శీరం వెంకట సత్యనారాయణ(నాని), మొతుకురి ఏడుకొండలు, వంకాయల సురేష్, ఆకుల పాండు, విశ్వేశ్వరరావు, సిలార్,జహీర్, కొమ్ము డేవిడ్, శ్రీకాంత్, అంజిబాబు, ఎడ్ల నారాయణ, పైడిపాముల వెంకటేశ్వరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ కేకు, లడ్డూలు పంపిణీ చేశారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం 26-2-2026

# పరీక్షలకు ఒక గంట ముందే హాజరు కావాలి



**ఏ కొండూరు,ఫిబ్రవరి: 25( లక్ష్యం ప్రతినిధి )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృష్ణారావు పాలెం గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం మరియు ఐఐటీ,నీట్ ప్రవేశము కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్ టికెట్లు ఆన్లైన్ లో అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ కే సిద్ధయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మార్చి ఒకటిన ఐదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు జరుగుతాయి అన్నారు. ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు మధ్యాహ్నం 12 గంటల నుండి 1:30 నిమిషములు వరకు పరీక్షలు జరుగుతాయి అన్నారు. నీట్, ఐఐటి రాసే విద్యార్థులకు పరీక్ష 3 మూడు గంటల నుండి 4:30 వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రమునకు ఒక గంట ముందే చేరుకుని రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. 6,7,8,9,10 తరగతులకు పరీక్ష రాసే విద్యార్థుల యొక్క పరీక్ష తేదీని మార్చి 3 న జరగవలసిన పరీక్షను మార్చి 8న జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షా సమయము మధ్యాహ్నము రెండు గంటల నుండి మూడు గంటల 30 నిమిషాల వరకు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

# బి ఎం ఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై మండల తాసిల్దార్ కు వినతి పత్రం





**అవనిగడ్డ ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్**

భారతీయ మజ్దూర్ సంఘం ఆల్ ఇండియా జనరల్ కాన్ఫరెన్స్ ఒరిస్సాలోని పూరీ లో ఫిబ్రవరి 5 6 7 తారీకు జరిగిన సందర్భంగా కొన్ని బలమైన నిర్ణయాలు తీసుకుని జరిగినది. ఈఎంఎస్ ఆదేశానుసారము ఈరోజు దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతంలో ప్రధానమంత్రి గారికి వివిధ శాఖ అధిపతుల ద్వారా మెమోరండం బిఎంఎస్ ఆధ్వర్యంలో సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా అవనిగడ్డ మండల పరిధిలో మండల రెవెన్యూ అధికారి గారికి అవనిగడ్డ కార్యాలయంలో కార్మికుల యొక్క కార్మికుల యొక్క వివిధ హక్కులకు సంబంధించిన డిమాండ్స్ కు సంబంధించిన పత్రమును బిఎంఎస్ నాయకులు తుంగల వెంకటగిరి భూపతి సుబ్రమణ్యం ఇతరులు కలసి సమర్పించడం జరిగినది అని ఆల్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్ అద్దంకి సాంబశివరావు ఈరోజు విలేకరు సమావేశంలో తెలియజేశారు .

# దేవాలయానికి శంకుస్థాపన



చిన్న అంకమ్మ తల్లి దేవాలయానికి శంకుస్థాపన చేస్తున్న పరసా శివ సత్యనారాయణ

**గుంటూరు లక్ష్యం న్యూస్**

అత్యంత శక్తివంతమైన గ్రామ దేవతగా కొలవబడే శక్తి స్వరూపిణి చిన్న అంకమ్మ తల్లి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన బుధవారం చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో జరిగిందని పరసా శివ సత్యనారాయణ తెలిపారు. శంకుస్థాపన తదుపరి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈమె పంటలు, పశుసంపదను కాపాడే కల్పవల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా భక్తుల నమ్మకమని గుర్తు చేశారు. పరసా వారి ఇలవేల్పు కావడం, ఆ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మా గ్రామదేవతకు ఘనంగా కొలుపులు, తిరునాళ్లు, పొంగళ్లు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు

# డి.పి.ఆర్.సి భవనాన్ని తనిఖీ చేసిన అదనపు కార్యదర్శి






**గుంటూరు, ఫిబ్రవరి 25 :**

కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు చెందిన అదనపు కార్యదర్శి అశోక్ కుమార్ లోహాని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సంచాలకులు ఎం. కృష్ణ తేజతో కలసి జిల్లా పంచాయతీరాజ్ వనరుల భవనాన్ని (డి.పి.ఆర్.సి) తనిఖీ చేశారు. కొల్లిపర మండలం కుంచవరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని కూడా తనిఖీ చేశారు. పనులు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథంను ప్రారంభించారు. గుంటూరు విచ్చేసిన అదనపు కార్యదర్శికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ టి. క్రిస్టినా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలి;లకనం

రానున్న రాజ్యసభ ఎన్నికల్లో మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బుధవారం ఆయన అవనిగడ్డలో విలేఖర్లతో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మత్స్యపరిశ్రమ పై వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ తీసుకొస్తున్న అనేక సంస్కరణల నేపథ్యంలో

భారతదేశంలోమత్స్య పరిశ్రమ ఎదుర్కుంటున్న అనేక సవాళ్లను అంతర్జాతీయ వేదికల మీద భారతదేశం తరుపున వాదనలు బలంగా వినిపించడంతో పాటు మత్స్య పరిశ్రమ ప్రగతికి, మత్స్యకారుల సంక్షేమానికి తగిన సూచనలు,సలహాలు ఇచ్చేందుకు వీలుగా మత్స్యకారుల సంక్షేమ సంఘాల ప్రతినిధి అర్జిల్లి దాస్ ను రాజ్యసభకు పంపించాలన్నారు. మత్స్య పరిశ్రమ పై అపారమైన



అనుభవం ఉండి ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో మత్స్యపరిశ్రమ పై వివిధ దేశాల్లో నిర్వహించిన 24 సెమీనార్లకు భారతదేశం తరుపున హాజరైన ప్రతినిధి బృందంలో అర్జిల్లి దాస్ ముఖ్యులన్నారు.మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అమలు కొరకు బలమైన వాదనలు వినిపించడంతో అర్జిల్లి దాస్ కీలక పాత్ర పోషించారన్నారు. దేశంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మత్స్యశాఖ అనుబంధ సంస్థల అధికారులతో చైతన్య సదస్సులు, నిర్వహిస్తూ తన పూర్తి కాలపు జీవితాన్ని మత్స్యకారుల సంక్షేమం కోసమే వెచ్చిస్తున్న అర్జిల్లి దాస్ లాంటి సామాజిక సేవా వేత్త రాజ్యసభలో ఉండాల్సిన అవసరం ఉందని లకనం నాగాంజనేయులు తెలిపారు . ఈ మేరకు త్వరలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కలిసి విన్నవించ నున్నట్లు ఆయన తెలిపారు.

## 22ఎ భూములపై ప్రభుత్వ నిర్ణయం

# పేదలకు ఎంతో మేలు : యాగంటి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

నిబంధనలకు విరుద్ధంగా 22ఎ పరిధిలో చేర్చిన భూములను విడుదల చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు అన్యాయంగా 22ఎ కింద చేర్చబడి ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అలాంటి భూములను నిబంధనల ప్రకారం విడుదల చేయాలని నిర్ణయించడం హర్షణీయమని పేర్కొన్నారు. 22ఎ వల్ల భూమి యజమానులు రుణాలు పొందలేక, ఇళ్లు నిర్మించుకోలేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ఇప్పుడు 22ఎ నుంచి భూములను తొలగించే అధికారాన్ని ఆర్డీవోలకు ఇవ్వడం ప్రజలకు ఉపయుక్తమని, రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో బాధితుల పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించాలని యాగంటి కోరారు.



మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

# మాచర్లలో జాబ్ మేళా విజయవంతం

## 72 మంది యువతకు ఉద్యోగాలు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎసఎస్డీసీ) కృషి చేస్తోందని, ఇందులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు తెలిపారు . బుధవారం పట్టణంలోని శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు మొత్తం 12 కంపెనీలు హాజరుకాగా, 183 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఇంటర్వ్యూల అనంతరం 72 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన వెల్లడించారు.




ఇంటర్వ్యూ చేస్తున్న దృశ్యం

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, మాచర్లలో జాబ్ మేళా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఈ జాబ్ మేళా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ కల్పనాధికారి ఎం. రవీంద్ర నాయక్, మాచర్ల నైపుణ్య కేంద్ర సమన్వయకర్తలు కిరణ్, శ్రీకాంత్, కంపెనీల మానవ వనరుల ప్రతినిధులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్లైమాక్స్ కు చేరిన ఎమ్మెల్సీల కథ

**విజయవాడ, ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తున్నట్లుంది. వైసీపీకి రాజీనామా చేసిన అయిదురుగు ఎమ్మెల్సీలకు శాసన మండలి చైర్మన్ మోషెన్ రాజు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఈ అయిదురుగు తమ సమక్షంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 25న విచారణకు హాజరు కావాలని జయ మంగళం వెంకటరమణకు నోటీసులు ఇస్తే 26న హాజరు కావాలని కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్ లకు నోటీసులు ఇచ్చారు. దీంతో రేపటి నుంచి రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీలను మోషేన్ రాజు విచారించనున్నారు. తమ రాజీనామాలకు గల కారణాలను మండలి చైర్మన్ కు వివరించనున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అయిదుగురు ఎమ్మెల్సీలు 2024 లో వరుసగా రాజీనామాలు చేశారు. అంతే కాదు పార్టీకి సైతం గుడ్ బై కొట్టారు. వీరిలో కొందరు టీడీపీలో చేరగా, జయమంగళ వెంకటరమణ జనసేనలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ పసుపు కండువా కప్పుకున్నారు. పోతుల సునీత బీజేపీలో చేరారు. గత కొన్ని నెలల నుంచి వీరి రాజీనామాలు అన్నీ చైర్మన్ వద్ద పెండింగులో ఉన్నాయి. తమ రాజీనామాలు ఆమోదించాలని వీరంతా కోరుతూ వచ్చారు. తమ రాజీనామాలను ఆమోదించాలని వారు మండలిలోనూ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. జయ మంగళం వెంకట రమణ అయితే హైకోర్టుకు వెళ్లి తన రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ ఆదేశించాలని కోరారు. దీనికి ర్టు కూడా వీరి విషయం చూడాలని తెలిపిందిఅయితే వీరిని విచారించేందుకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. మరి వీరు విచారణలో ఏమి చెబుతారో చూడాల్సి ఉంది. వీరు తాము మనస్ఫూర్తిగా రాజీనామాలు చేశామని ఎన్నో సార్లు మీడియా ముందు చెప్పారు. అయితే ఇటీవల జయమంగళం వెంకట రమణ అయితే జగన్ తనకు దేవుడు అన్నట్లుగా మాట్లాడారు. దాంతో అది సంచలనంగామారింది. జయమంగళ వెంకట రమణ తన మనసు మార్చుకున్నారా లేదా అన్నది ఈ విచారణ సందర్భంగా తేలనుంది. అలాగే మరి కొందరి విషయమో కూటమిలో సరైన ఆదరణ లేదని అంటున్నారు. దాంతో వారు ఏమైనా ఆలోచిస్తున్నారా అన్నది కూడా చర్చకు వస్తోంది. వీరు చైర్మన్ ఎదుట తమ అభిప్రాయాన్ని ఎలా చెబుతారన్నది కూటమి నేతలకు కూడా కొంత టెన్షన్ గా ఉంది.మండలి చైర్మన్ ఎమ్మెల్సీలను విచారించి వారి రాజీనామాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా? అన్న దానిపై స్పష్టత రానుంది. అదే జరిగితే ఈ అయిదు సీట్లు ఖాళీ అవుతాయి. అపుడు వాటిలో ఎన్నికలు పెడితే తిరిగి కూటమికే ఆ సీట్లు వెళ్తాయి. ఈ విషయంలో ఇంత కాలం ఆగిన తరువాత ఇపుడు విచారణ అంటున్నారు అంటే వీరి విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నారా లేక విచారణ పేరిట సాగదీస్తారా? అన్న అనుమానాన్ని కూడా కూటమి నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉంది. దీంతో రాజీనామాలు త్వరగా ఆమోదిస్తే మండలిలోనూ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వీలు లేకుండా చేసుకోవచ్చన్నది కూటమి నేతల అభిప్రాయంగా ఉంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# వాహనాల రిజిస్ట్రేషన్ లో ప్రజలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయో అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆరా







మచిలీపట్నం ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్

బుధవారం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలం కానూరులోని సంతోష్ నెక్స షోరూంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ షోరూమ్ యజమానితో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి సేవలు అందుతున్నాయి, ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రవాణా శాఖ కార్యాలయంలో జరిగే రిజిస్ట్రేషన్ లను ప్రస్తుతం వాహన్ సాఫ్ట్వేర్ ద్వారా ఆయా వాహనాల షోరూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఆ కొత్త సేవల పనితీరు ఎలా ఉంది ఏ మేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల సంతృప్తి స్థాయి ఇంకా మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు ఏమి తీసుకోవాలో షోరూం వారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాల షోరూంలో రిజిస్ట్రేషన్, బీమా, పన్నులు వగైరా చార్జీలు వివరాలను తెలిపే బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని కలెక్టర్ ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావును ఆదేశించారు. తద్వారా ప్రజలు ఏమేమి చార్జీలు ప్రభుత్వం వసూలు చేస్తోంది, తాము ఏమి చెల్లించాలి అనే విషయం పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉంటారని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, ఉయ్యూరు ఎంవిఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# గుత్తికొండ జయాన్ష్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం.

**– గుత్తికొండ జయాన్ష్ మొదటి పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లిలోని సీయోను వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.**





చల్లపల్లి ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్

చల్లపల్లి మండలంలోని మేకావారిపాలెం గ్రామానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, శ్రీజ దంపతుల కుమారుడు జయాన్ష్ మొదటి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు శీలం భాస్కరరావు, సునీత దంపతుల పర్యవేక్షణలో వృద్ధులకు భోజన పదార్థాలను వడ్డించారు. నారా లోకేష్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, సుజన దంపతుల సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శీలం భాస్కరరావు తెలిపారు. వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యార్లగడ్డ శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా భాస్కరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఐపీఎస్ సునీల్ కుమార్ నాయక్ పై

# కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు సమంజసమా!



- గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్
- ఎస్టీ ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం కు చిన్న చూపు తగదు.
- ఎంపీ రఘురామకృష్ణ రాజు ఆరోపిస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు కనబడడం లేదు.
- 2021 లో చట్టాలు,న్యాయస్థానాలు ఉన్నాయని ప్రగల్భాలు పలికిన ఎంపీ రఘురామ కృష్ణరాజు.
- ఎంపీ రఘురామ కృష్ణరాజు అప్పటి నుండి, ఇప్పటిదాకా సునీల్ నాయక్ పై కేసు ఎందుకు పెట్టలేదు.
- 2024 లో ఐపీఎస్ సునీల్ నాయక్ గుర్తుకు రావడానికి కారణం ఏంటి.
- ఎస్టీల పై కక్ష సాధింపు భాగమే అని ప్రజలకు అర్థమవుతుంది.
- రానున్న స్థానిక ఎన్నికల్లో మా ఎస్టీల సత్తా ఏంటో కూటమి ప్రభుత్వానికి చూపిస్తాం

**చిలకలూరిపేట ఫిబ్రవరి – 25 (లక్ష్యం న్యూస్)**

కూటమి ప్రభుత్వం అధికారబలంతో ఎస్టీ ఉద్యోగుల పట్ల చిన్న చూపు స్పష్టంగా కనిపిస్తుందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో శ్రీను నాయక్ మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నరసాపురం ఎంపీగా రఘురామకృష్ణ రాజు ను కస్టడీలో చిత్రహింసలకు గురి చేశారని అతను ఆరోపిస్తున్న ఆరోపణల్లో కొన్ని విషయాల్లో వాస్తవాలు కనబడడం లేదని, ఐపీఎస్ గా పనిచేస్తున్న సునీల్ కుమార్ నాయక్ పై కక్ష సాధింపు దిగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సుమారుగా 2021 లో జరిగిన ఘటనపై చట్టాలు, న్యాయస్థానాలు ఉన్నాయని ప్రగల్భాలు పలికిన రఘురామ కృష్ణరాజు ఇప్పటిదాకా సునీల్ నాయక్ పై ఎందుకు కేసు పెట్టలేదు. 2024 అతను ఎందుకు గుర్తుకు వచ్చారు. ఎస్టీలపై కక్ష సాధింపు భాగమే అని అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం,కృష్ణరాజు కావాలనే సునీల్ నాయక్ పై కక్ష చర్యలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలో జరిపిన సర్వేలో తీవ్ర వ్యతిరేకత ఉందని, సాక్షాత్తు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులుకి చెప్పడమే దీనికి ప్రధాన నిదర్శనం అన్నారు. ఈ విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో మా ఎస్టీ సత్తా ఏంటో చూపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాలపర్తి శివ శ్రీనివాసరావు, బి. కోటి, బి.రాంబాబు నాయక్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### బి. జె. పి మహిళా మోర్చా ఆధ్వర్యంలో

# భారీ నిరసన.






**గుంటూరు సిటీ -ఫిబ్రవరి: 25(లక్ష్యం న్యూస్ )**

ఈరోజు భారతీయ జనతా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధా మాధవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రపంచ దేశాల ఖఐ సమ్మెట్లో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి చెందిన వ్యక్తుల తీరుకి నిరసనగా భారీ నిరసన కార్యక్రమం పట్నం బజార్ లోని మహాత్మగాంధీ గారి విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ చర్యలు దేశ ప్రతిష్ట ని నాశనం చేసేలా ఉన్నాయ్ కాంగ్రెస్ పార్టీ ని దేశం నుండి తరిమి కొట్టాలి అన్నారు. రాధామాధవి మాట్లాడుతూ అంతర్జాతీయా ప్రతినిధుల ముందు దేశ పరువు తీసిన కాంగ్రెస్ నాయకులు ని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ తన ప్రవర్తన ని మార్చుకుని దేశ ప్రజలకి క్షమాపణ చెప్పక పోతే ఉద్యమం ని తీవ్రం చేస్తాం కాంగ్రెస్ వాళ్ళని బయట తిరగనివ్వం అని హెచ్చరించారు. మహిళామోర్చా అధ్యక్షురాలు డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిర్చియార్డ్ డైరెక్టర్ శ్రావణకుమారి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడ్డి నాగమల్లేశ్వరి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి హరి పావని, కాసు శ్రీదేవి, డాక్టర్ స్రవంతి శ్రీను నాయక్ తుంగ యశ్వంత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా నిర్మించిన రహదారులు ఎలా ఉన్నాయని ప్రజాస్పందన తెలుసుకున్నా.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ









**మచిలీపట్నం ఫిబ్రవరి 25 లక్ష్యం న్యూస్**

బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉప్పలూరు నుండి మద్దూరు వరకు 3.50 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేసిన 4.2 కిలోమీటర్ల బి.టి. రహదారిని పరిశీలించి రహదారి ఎలా ఉంది గతంలో ఎలా ఉంది సరిగా నిర్మించారా లేదా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని చుట్టుపక్కల గల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో సరైన రహదారి లేక 12 సంవత్సరాలుగా ఇబ్బందులు పడేవారమని, ప్రస్తుతం నూతన రహదారి నిర్మాణం వలన ప్రజలకు చాలా ప్రయోజనం చేకూరిందని, రహదారి చాలా బాగుందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కంకిపాడు.... కేసరపల్లి రహదారి మార్గంలో 8 లక్షల రూపాయల వ్యయంతో పూడ్చిన గుంతల రహదారిని కూడా పరిశీలించారు. సమీప ప్రాంతంలోని ప్రజల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతా సజావుగా ఉందని ప్రజలు కలెక్టర్కు వివరించారుఈ పర్యటనలో కలెక్టర్ వెంట రహదారులు భవనాల శాఖ ఉయ్యూరు డిఈఈ బలరాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా రావూరి లక్ష్మీ నారాయణ శాస్త్రి



గుంటూరు సిటీ – ఫిబ్రవరి :25(లక్ష్యం న్యూస్ )

బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా కార్యాలయం నందు రావూరి లక్ష్మీనారాయణ శాస్త్రిని జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పార్టీలో ఎంతో కష్టపడి పని చేస్తే ఉన్నత పదవులు వస్తాయని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ అభివృద్ధికి మీవంతు పనిచేయాలని కోరారు. లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈపదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు గారికి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి నావంతు సిద్ధ స్తుతితో అంకితభావంతో పనిచేస్తానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు

# అక్షర ఆంధ్రా అభ్యర్థులు శత శాతం ఉత్తీర్ణతకు కృషి





గుంటూరు, ఫిబ్రవరి 25 : అక్షర ఆంధ్రా అభ్యర్థులు శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అక్షర ఆంధ్రా కార్యక్రమంపై విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 90,426 మంది నమోదు అయ్యారని, 9,043 మంది వాలంటీర్లు బోధిస్తున్నారని వివరించారు. పలు కేంద్రాలను స్వయంగా సందర్శించామని చెప్పారు. ఎక్కువ శాతం పరీక్ష ఉత్తీర్ణులు కాగలరని, అయితే ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలనే ధ్యేయంతో చర్యలు చేపట్టామన్నారు.

విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ ప్రీ ఫైనల్ పరీక్షలు ఈ నెల 28వ తేదీన, ఫైనల్ పరీక్షలు మార్చి 15వ తేదీన జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు తమకు అవకాశం ఉన్న సమయంలో వచ్చి పరీక్షలు రాయవచ్చని తెలిపారు. పరీక్షను రెండు గంటల పాటు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వయోజన విద్యా డిప్యూటీ డైరక్టర్ ఆంజనేయులు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# త్వరలో వారికి సహకారం తప్పనీసరిగా అందించగలమని వాగ్దానం..









వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.లక్మణరావు గారు పోరంకి లోని సంచార జాతుల ప్రజలను కలిసారు.వారి జీవితాన్ని పరిశీలించారు.వారికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు,కనీస ప్రభుత్వ సహకారం అందడంలేదని తెలుసుకొన్నారు.త్వరలో వారికి సహకారం తప్పనీసరిగా అందించగలమని వాగ్దానం చేశారు

# మైనారిటీ బాలికల పాఠశాల పూర్తైతే, బాలికా విద్యకు పరిపూర్ణ న్యాయం.

**- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి**
**- నియోజవకర్గంలో మైనారిటీల ప్రాబల్యం అధికం.**
**- గుంటూరు తూర్పు, చిలకలూరిపేట లోనే మైనారిటీలు అధికంగా ఉన్నారు.**
**- చంద్రబాబు హాయాంలోనే మైనారిటీ సంక్షేమానికి అధిక నిధులు.**
**- 2018లో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలి.**
**- మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ లు మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలి.**
**- సభా మర్యాదలు, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం అద్భుతం.**
**- శాసనసభలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట,ఫిబ్రవరి - 25 (లక్ష్యం న్యూస్)

తన రాజకీయ ప్రస్థానం వెనకున్న మైనారిటీ సోదర, సోదరీమణుల పాత్రను తానెనప్పటికీ మర్చిపోలేనని, రాజకీయాల్లో తన మొదటి అడుగు వేసినప్పటి నుంచి వారు తనపై నమ్మకముంచి, ఎంతగానో ప్రోత్సహించి, ప్రతి ఎన్నికలో అండగా నిలిచారు నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మైనారిటీ సంక్షేమం అన్న అంశంపై మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉపాధి అవకాశాల్లో అన్నివర్గాలకు ధీటుగా మైనారిటీలను సమానంగా ప్రోత్సహిస్తూ. నిజమైన ప్రగతి దిశగా సాగుతోందన్నారు.

**2018లో పనులు ప్రారంభమైన మైనారిటీ పాఠశాలను గత పాలకులు విస్మరించారు.**

నియోజకవర్గ కేంద్రంలో 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్మించతలపెట్టిన ముస్లిం మైనారిటీ బాలికల విద్యాలయ నిర్మాణాన్ని గత పాలకులు విస్మరించారని, దాంతో మైనారిటీ వర్గాలకు మేలు చేయాలనుకున్న టీడీపీ లక్ష్యం నెరవేరలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించందని, దానికి ఉదాహరణ చిలకలూరిపేట నియోజకవర్గమేనని ప్రత్తిపాటి చెప్పారు.వెయ్యి సామర్థ్యమున్న మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంపై మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ చూపాలిచంద్రబాబు హాయాంలోనే మైనారిటీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తున్నారని, ఆయా వర్గాలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ఆనాడు రూ.18 కోట్లు కేటాయించడం జరిగిందని, దానిలో కేంద్రవాటా 60 శాతముంటే, రాష్ట్రప్రభుత్వ వాటా 40శాతం ఉందన్నారు. ముస్లిం మైనారిటీలు 50వేలకు పైగా ఉన్న చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆ వర్గం బాలికలకోసం ప్రత్యేకంగా నిర్మించే విద్యాలయం పూర్తైతే బాలికవిద్యకు పరిపూర్ణ న్యాయం చేసినట్టు అవుతుందన్నారు. 1000 మంది సామర్థ్యంతో 2018లో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల





రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం అర్థంతరంగా ఆగిపోవడం బాధాకరమన్నారు. సమస్యను గుర్తించి సకాలంలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పూర్తిచేసేందుకు మైనారిటీ, విద్యాశాఖల మంత్రులు ఫరూక్, లోకేశ్ లు ప్రత్యేక చొరవచూపాలని ప్రత్తిపాటి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. పాఠశాల నిర్మాణ ప్రారంభంతో మంత్రులు ఇరువురూ మైనారిటీలకు రంజాన్ మాస ప్రత్యే కానుక అందించాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. బడ్జెట్ నిధుల నుంచి పాఠశాల నిర్మాణానికి ప్రత్యేక ఫండ్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**రేపటి పౌరులతో ఉల్లాసంగా గడిపిన మాజీమంత్రి**

శాసనసభ కార్యకలాపాలపై చిన్నారులకు అవగాహన కల్పించాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం నిజంగా అద్భుతమని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో విద్యార్థులకు సభా మర్యాదలు, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం జరిగే అసెంబ్లీ సమావేశాలు తిలకించడానికి విచ్చేసిన యడ్లపాడు మండలం లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, క్రోసూరు మండలం అచ్చంపేట పాఠశాల విద్యార్థులతో ప్రత్తిపాటి ఉల్లాసంగా గడిపారు. అసెంబ్లీ చూడటం ఎలా ఉందని, ఏం నేర్చుకున్నారని విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్తిపాటి ప్రశ్నించారు. వారిచ్చిన సమాధానాలపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన, మాజీమంత్రి పితాని సత్యనారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఆసక్తకరంగా తమిళ రాజకీయాలు

**లక్ష్యం న్యూస్**తమిళనాడు రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది.తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటోంది. 'తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సినీ నటుడు దళపతి విజయ్ . అధికార డీఎంకే సీఎం ఎంకె స్టాలిన్ లక్ష్యంగా విమర్శల దాడిని తీవ్రం చేశారు. వేలూర్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఆయన.. అధికార పక్షంపై సంచలన ఆరోపణలు చేశారు. రాబోయేది కేవలం ఎన్నికలు కాదని, అవినీతి ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు మధ్య జరగబోయే మహా యుద్ధమని, ఇందులో అంతిమ విజయం ప్రజలదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి, అందరూ చిన్నమ్మ అని పిలుచుకునే శశికళ తన కొత్త రాజకీయ ప్రస్థానాన్ని అధికారికంగా ప్రారంభించారు. జయలలిత జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె తన కొత్త రాజకీయ పార్టీ జెండాను ఆవిష్కరించారు. శశికళ ఆవిష్కరించిన పార్టీ జెండాను నలుపు, తెలుపు, ఎరుపు రంగులతో ఉంది. అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశం ఏంటంటే.. ఈ జెండా మధ్యలో ద్రవిడ రాజకీయ దిగ్గజాలు అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత ముఖచిత్రాలను పొందుపరిచారు. తద్వారా తానే జయలలిత అసలైన రాజకీయ వారసురాలినని ఆమె పరోక్షంగా కేడర్‌కు సంకేతాలు పంపారు.సభలో ప్రసంగిస్తూ శశికళ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. జయలలిత మరణం తర్వాత తనపై జరిగిన దుష్ప్రచారాన్ని గుర్తు చేసుకుని ఆమె కన్నీరు పెట్టుకున్నారు. జయలలిత నేనే హత్య చేశానని ప్రచారం చేసి నా మనసును గాయపరిచారు. జయలలిత మరణించిన సమయంలో నేను తీవ్రమైన దుఃఖంలో ఉన్నాను. అందుకే అప్పుడు చాలా మంది బతిమలాడినా నేను పార్టీ అధ్యక్ష పదవిని గానీ, సీఎం పదవిని గానీ తీసుకోలేదు అని శశికళ ఆవేదన వ్యక్తం చేశారుప్రస్తుత అన్నాడీఎంకే అగ్రనాయకత్వంపై ఆమె నిప్పులు చెరిగారు. పన్నీర్ సెల్వం అప్పట్లో ఆయన తనను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. పళనిస్వామిని సీఎంను చేయడం తాను చేసిన అతి పెద్ద పొరపాటు అని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత తనను ఒక చిత్తుకాగితంలా చూశారని, చివరకు హీనంగా పార్టీ నుంచి బహిష్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు.జయలలిత చనిపోయిన తర్వాత తమిళనాట అనేక చిత్ర విచిత్రాలు జరిగాయని, ఇకపై తాను మౌనంగా ఉండబోనని శశికళ స్పష్టం చేశారు. "తమిళ రాజకీయాల్లో ఇక నా మార్క్ చూపిస్తాను.. ప్రజల కోసం యాక్టివ్‌గా పని చేస్తాను" అని ఆమె ప్రకటించారు. పార్టీ పేరు, విధివిధానాలపై త్వరలోనే స్పష్టమైన ప్రకటన చేస్తానని ఆమె తెలిపారు.ప్రభుత్వ అవినీతిని, అక్రమాలను తాను నిర్భయంగా ప్రశ్నిస్తున్నందుకే అధికార పార్టీ తనను ప్రధాన లక్ష్యంగా చేసుకుందని విజయ్ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలవకుండా అడ్డుకునేందు కు టీవీకే పార్టీ సభలకు సైతం ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అనుమతులు నిరాకరిస్తోందని మండిపడ్డారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, కుట్రలు పన్నినా తాను వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. "ఇప్పుడు నన్ను ప్రజల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకోవచ్చు.. కానీ ఎన్నికల్లో గెలిచి మా పార్టీ అధికారంలోకి వచ్చాక నేనే స్వయంగా ప్రతి గ్రామాన్ని సందర్శిస్తాను" అని విజయ్ సభాముఖంగా హామీ ఇచ్చారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విజయ్ ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే లక్ష్యంతోనే సీఎం స్టాలిన్ కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. పరిస్థితులకు అనుగుణంగా అవకాశవాద రాజకీయాలు చేయడం డీఎంకేకు వెన్నతో పెట్టిన విద్య అని, రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో వారు బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేయడమంటే.. పరోక్షంగా బీజేపీకి ఓటు వేసినట్లేనని ఆయన కుండబద్దలు కొట్టారు.తాము అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత సురక్షితమైన ప్రాంతంగా మారుస్తానని విజయ ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యంగా విద్య, భద్రతపై కీలక హామీలు ఇచ్చారు. నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులు పోటీ పరీక్షల శిక్షణ కోసం లక్షల రూపాయలు ప్రైవేట్ సంస్థలకు పోయాల్సిన అవసరం లేకుండా .. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే ఉచితంగా నాణ్యమైన శిక్షణను అందిస్తామన్నారు. మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైతం బాలికల కోసం పరిశుభ్రమైన, సురక్షితమైన మరుగుదొడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నేర రహిత సమాజం కోసం, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 74 లక్షల ఓట్లు తొలగింపు

చెన్నై, ఫిబ్రవరి 25,లక్ష్యం న్యూస్

మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితాను అధికారికంగా విడుదల చేసింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసిన ఈసీ.. తాజా లెక్కలను బట్టి రాష్ట్రంలో మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. అయితే గత లెక్కలతో పోలిస్తే ఈసారి 74 లక్షల మంది ఓటర్లు తగ్గడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గతేడాది అక్టోబరు నాటికి తమిళనాడులో సుమారు 6.41 కోట్ల మంది ఓటర్లు ఉండేవారు. కానీ బోగస్ ఓట్ల ఏరివేత, రెండు చోట్ల ఓటు ఉన్నవారిని గుర్తించడం, మరణించిన వారి పేర్లను తొలగించే క్రమంలో ఎన్నికల సంఘం భారీ ప్రక్షాళన చేపట్టింది. డిసెంబరు 19న విడుదల చేసిన ముసాయిదా జాబితాలో ఒకేసారి 97 లక్షల పేర్లను తొలగించి, ఓటర్ల సంఖ్యను 5.43 కోట్లుగా తేల్చింది. దీనిపై అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇచ్చింది. దరఖాస్తుల పరిశీలన అనంతరం.. అర్హులైన 27.53 లక్షల మందిని కొత్తగా చేర్చింది. అదే సమయంలో మరో 4.23 లక్షల అనర్హుల పేర్లను జాబితా నుంచి పూర్తిగా తొలగించింది.తాజాగా వెలువడిన తుది జాబితా ప్రకారం రాష్ట్రంలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉండటం విశేషం. మొత్తం ఓటర్లు 5.67 కోట్లు ఉండగా.. వారిల మహిళా ఓటర్లు 2.89 కోట్లు ఉన్నారని ఈసీ తెలిపింది. ఇక పురుష ఓటర్లు 2.77 కోట్లు ఉన్నట్లు వెల్లడిచింది. నియోజకవర్గాల వారీగా చూసుకుంటే.. చెంగల్‌పట్టు జిల్లా పరిధిలోని శోలింగనల్లూర్ స్థానం 5.36 లక్షల ఓటర్లతో అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గంగా నిలిచింది. చెన్నైలోని హార్బర్ నియోజకవర్గం కేవలం 1.16 లక్షల ఓటర్లతో అత్యల్ప ఓటర్లున్న స్థానంగా నమోదైంది.తమిళనాడు ( ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ఈ ఏడాది మే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్‌లోనే సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అధికారిక షెడ్యూల్ మార్చి రెండో వారంలో వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసారి తమిళనాడు ఎన్నికల ముఖచిత్రం అత్యంత రసవత్తరంగా మారనుంది. అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అన్నాడీఎంకే ? బీజేపీ కూటమికి తోడుగా.. దళపతి విజయ్ స్థాపించిన కొత్త పార్టీ 'తమిళగ వెట్రి కళగం తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతుండటంతో ముక్కోణపు పోరు ఖాయంగా కనిపిస్తోంది. ఏకంగా 74 లక్షల ఓట్లు గల్లంతైన నేపథ్యంలో ఈ మార్పులు ఏ పార్టీకి లాభిస్తాయో, ఎవరికి నష్టం చేకూరుస్తాయో వేచి చూడాలి.

# హిమంత దూకుడు...

గౌహాతి , ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్

అస్సాం అసెంబ్లీ ఎన్నికలు 2026 సమీపిస్తున్న వేళ, ఈ ఈశాన్య రాష్ట్రంలో రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని బీజేపీ హ్యాట్రిక్ విజయంపై కన్నేయగా, అస్సాం గణ పరిషత్ వంటి మిత్రపక్షాల సహకారంతో బలమైన వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు, ఉనికి చాటుకోవాలని చూస్తున్న కాంగ్రెస్, ప్రాంతీయ శక్తులతో జతకట్టి బీజేపీ కోటను బద్దలు కొట్టాలని భావిస్తోంది.ప్రస్తుత అస్సాం రాజకీయం పూర్తిగా హిమంత బిశ్వ శర్మ చుట్టూనే తిరుగుతోంది. ముస్లిం జనాభా పెరుగుదల, బెంగాలీ ముస్లింల ప్రభావంపై ఆయన చేస్తున్న ఘాటు వ్యాఖ్యలు హిందూ ఓటు బ్యాంకును ఏకీకృతం చేస్తున్నాయి. అస్సామీ అస్తిత్వం, హిందూత్వ ను మేళవించి ఆయన వేస్తున్న అడుగులు బీజేపీకి సానుకూల పవనాలను సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి కల్పన, రోడ్ల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల పనులు మూడో విజయంపై ఆ పార్టీకి ధీమాను పెంచుతున్నాయి.ఇటీవల జరిగిన నియోజకవర్గాల పునర్విభజన అస్సాం రాజకీయాల్లో గేమ్ ఛేంజర్‌గా మారింది. స్థానిక అస్సామీల ప్రాబల్యం పెరిగేలా ఈ విభజన జరిగిందనే వాదన ఉంది. దీనివల్ల దాదాపు 90-100 స్థానాల్లో స్వదేశీ ప్రజల ప్రాధాన్యత పెరిగింది. ఇది బీజేపీకి , మిత్రపక్షాలకు ఎన్నికల్లో భారీ అడ్వాంటేజ్‌గా మారే అవకాశం ఉంది, ఎందుకంటే వారు భూమి పుత్రుల రక్షణనే ప్రధాన ఎజెండాగా మార్చుకున్నారు.వరుస ఓటములతో కుదేలైన కాంగ్రెస్ పార్టీ ఈసారి యునైటెడ్ అపోజిషన్ ఫోరం ద్వారా గట్టి పోటీ ఇవ్వాలని చూస్తోంది. గతంలో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలి బీజేపీకి లాభం జరిగిందని గుర్తించిన కాంగ్రెస్, ఈసారి ప్రాంతీయ పార్టీలను కలుపుకుని వెళ్లాలని యోచిస్తోంది. అయితే, ముఖ్యమంత్రి హిమంత దూకుడును అడ్డుకోగల బలమైన రాష్ట్రస్థాయి నాయకత్వం కాంగ్రెస్‌లో లేకపోవడం ఆ పార్టీకి ప్రధాన బలహీనతగా మారింది. అస్సాంలో ముస్లిం జనాభా గణనీయంగా ఉండటం వల్ల, ఏఐయూడీఎఫ్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్ పాత్ర కీలకమైంది. అయితే, కాంగ్రెస్ ఈసారి అజ్మల్‌తో దూరం పాటిస్తోంది. ముస్లిం ఓట్లు కాంగ్రెస్ , ఏఐయూడీఎఫ్ మధ్య చీలితే, అది నేరుగా బీజేపీకే లాభం చేకూరుస్తుంది. ఈ త్రిముఖ పోటీలో మైనారిటీ ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనేది ఎన్నికల ఫలితాలను శాసించనుంది.అస్సాంలో ఎప్పుడూ ప్రాంతీయ అస్తిత్వం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అస్సాం గణ పరిషత్ వంటి పార్టీలు బీజేపీతో ఉన్నప్పటికీ, అస్సాం ఒప్పందం , పౌరసత్వ సవరణ చట్టం వంటి అంశాలు ఇప్పటికీ నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. వీటిని కాంగ్రెస్ అనుకూలంగా మార్చుకోవాలని చూస్తుండగా, బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ఆ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, క్షేత్రస్థాయిలో బీజేపీ వ్యవస్థాగతంగా చాలా బలంగా ఉంది. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకపోవడం, హిమంత బిశ్వ శర్మకు ఉన్న ప్రజాదరణ బీజేపీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించే అవకాశాలను మెరుగుపరుస్తున్నాయి. కాంగ్రెస్ కోలుకోవాలంటే కేవలం బీజేపీ వ్యతిరేకతే సరిపోదని, పటిష్టమైన ప్రత్యామ్నాయ ఎజెండాతో ప్రజల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. మొత్తానికి 2026 అస్సాం పోరు భారత రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన సమరంగా మారబోతోంది.

# ఆదర్శంగా ఎమ్మెల్సీ

విజయవాడ, ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ.. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అత్యున్నత వేదిక. కానీ, దురదృష్టవశాత్తూ అది ఇప్పుడు 'గిఫ్ట్ కూపన్ల' కోసం ప్రజాప్రతినిధులు ఎగబడే సంతగా మారిందా? అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాల్సిన నేతలు, లక్ష రూపాయల ఉచిత వోచర్ల కోసం చేతులు చాచడం చూస్తుంటే.. ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. ఈ చీకటి రాజకీయంలో ఒకే ఒక్కడు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, అందరికీ ఆదర్శంగా నిలిచారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. కొత్త అప్పు పుడితేనే పాత అప్పుకు వడ్డీ కట్టే దుస్థితి. సామాన్యుడిపై పన్నుల భారం, నిరుద్యోగుల ఆకలి కేకలు, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ ఫలాలు.. ఇన్ని సమస్యల మధ్య అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజాప్రతినిధులందరికీ తలా రూ.1,00,000×× విలువైన షాపింగ్ కూపన్లు పంచడం ఏ రకమైన పరిపాలన?ప్రభుత్వ ఖజానా అంటే పాలకుల సొంత ఆస్తి కాదు, అది సామాన్య పౌరుడు చెమటోడ్చి కట్టిన పన్ను డబ్బు. ఆ డబ్బుతో ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు లక్షల రూపాయల 'నజరానాలు' ఇవ్వడం అనైతికం మాత్రమే కాదు, అప్రజాస్వామికం కూడా.అసెంబ్లీలో అడుగుపెట్టిన వారిలో అత్యధికులు వందల కోట్ల ఆస్తులున్న వారే. వారి కార్లు, వారి విలాసాలు, వారి జీవనశైలి సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉంటాయి. అలాంటి వారు కూడా, ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే లక్ష రూపాయల వోచర్ కోసం క్యూ కట్టడం చూస్తుంటే.. వారి ఆశకు అంతం లేదా అనిపిస్తోంది. సొంతంగా లక్ష రూపాయల వస్తువులు కొనుక్కునే స్తోమత వీరికి లేదా? రాష్ట్రం కష్టాల్లో ఉన్నప్పుడు 'మాకు ఈ వోచర్లు వద్దు, ఆ డబ్బును పేదలకో, పాఠశాలలకో ఖర్చు చేయండి' అని చెప్పే దమ్ము ఒక్కరికైనా ఉందా?అందరూ ఆశకు దాసోహమన్న వేళ, గురుమూర్తి మాత్రం తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేదు. చేతికి అందిన కూపన్‌ను నిర్మొహమాటంగా తిరస్కరించి, వెనక్కి ఇచ్చేసి.. రాజకీయ యవనికపై ఆదర్శంగా నిలిచారు. "రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇలాంటి అనవసర వ్యయాలు ఎందుకు? ప్రజల సొమ్ముతో మాకు విలాసాలు అవసరమా?" ఆయన అడిగిన ఈ ఒక్క ప్రశ్న.. మిగిలిన ప్రజాప్రతినిధుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఆయన తిరస్కరించింది కేవలం ఒక కూపన్‌ను మాత్రమే కాదు, వ్యవస్థలో వేళ్లూనుకుపోయిన 'అవినీతి', 'అనవసర వ్యయ' సంస్కృతిని!ఈ ఉదంతం ద్వారా పాలకపక్షం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అసలు బడ్జెట్ సమావేశాల పేరిట ఇలాంటి కూపన్ల సంస్కృతిని ప్రవేశపెట్టడం వెనుక ఉద్దేశం ఏమిటి? ప్రజాప్రతినిధులను సంతృప్తి పరచడమే పాలన అని భావిస్తున్నారా? 200 మందికి పైగా సభ్యులకు లక్ష రూపాయల చొప్పున అంటే.. కోట్ల రూపాయల ప్రజాధనం గాలిలో కలిసిపోయింది. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పుడు పొదుపు పాటించాల్సింది పాలకులు. కానీ ఇక్కడ వేలితో చూపిస్తూ, నోటితో పొదుపు మంత్రాలు చదువుతూ.. చేతులతో మాత్రం ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారు.బొర్రా గోపిమూర్తి కేవలం ఒక ఎమ్మెల్సీ మాత్రమే కాదు, ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శ పాఠం. ఆయన చూపిన బాటలో నడవడానికి ఏ ఒక్క ఎమ్మెల్యేకైనా మనసు వస్తుందా? ప్రజాధనాన్ని కాపాడటమే అసలైన దేశభక్తి అని ఆయన నిరూపించారు.

# మూడేళ్ల ముందు నుంచే లెక్కలు

గుంటూరు, ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ లో 2029 ఎన్నికలు ఇంకా మూడు సంవత్సరాల దూరంలో ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీల్లో ఇప్పటి నుంచే చురుకుదనం కనిపిస్తోంది. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ , ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , అలాగే కూటమిలో భాగమైన జనసేన పార్టీ తమ తమ స్థాయిలో వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజాభిప్రాయాన్ని తమవైపు తిప్పుకునేందుకు ప్రతి పార్టీ వేర్వేరు మార్గాలను అనుసరిస్తోంది.ప్రస్తుతం అధికార కూటమిలో కీలక పాత్ర పోషిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పథకాల అమలుపై దృష్టి పెట్టారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిని బలోపేతం చేసి, ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూరేలా కార్యక్రమాలు చేపడితే అది ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా మారుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో లోపాలను ఎత్తిచూపుతూ, తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తున్నారు. గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసి, తిరిగి ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ అంతర్గత వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం ద్వారా 2029లో బలంగా పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జనసేన పార్టీకి నాయకత్వం వహిస్తున్న పవన్ కళ్యాణ్ యువత, మధ్యతరగతి వర్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ, పార్టీ బలాన్ని పెంచే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో చెప్పడం కష్టం అయినప్పటికీ, జనసేన తన ప్రాతినిధ్యాన్ని పెంచుకోవాలని చూస్తోంది.ఏ పార్టీ ముందుందనే ప్రశ్నకు ఇప్పుడే స్పష్టమైన సమాధానం చెప్పడం కష్టమే. ఎన్నికల ఫలితాలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, నాయకత్వంపై ప్రజల అభిప్రాయం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే యువ ఓటర్ల పాత్ర కూడా 2029 ఎన్నికల్లో ప్రధానంగా ఉంటుంది.రాజకీయంగా చూస్తే ప్రతి పార్టీ తన బలం, బలహీనతలను విశ్లేషించుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పని చేసే పార్టీకి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంకా ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ, ఇప్పటి చర్యలు భవిష్యత్తు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2029లో ఏ పార్టీ ముందుంటుందో చెప్పడానికి సమయం ఇంకా ఉంది, కానీ సన్నాహాలు మాత్రం వేగంగా కొనసాగుతున్నాయి.

# 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్

విశాఖపట్టణం, ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్

విశాఖపట్నంలో 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందనే వార్త రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంత పెద్ద స్థాయిలో పెట్టుబడి వస్తే నిజంగా మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయా అనే ప్రశ్న తల్లిదండ్రులలో, యువతలో సహజంగానే వస్తోంది. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది.డేటా సెంటర్ అంటే పెద్ద మొత్తంలో సమాచారాన్ని నిల్వ చేయడం, ప్రాసెస్ చేయడం, నిర్వహించడం కోసం ఏర్పాటు చేసే సాంకేతిక వసతి. ఏఐ ఆధారిత కేంద్రం అంటే మెషిన్ లెర్నింగ్ , క్లౌడ్ కంప్యూటింగ్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక సేవలను అందించే స్థలం. ఇలాంటి ప్రాజెక్టు వస్తే నిర్మాణ దశలోనే వేలాది మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తుంది. సివిల్ పనులు, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్ రంగాల్లో స్థానికులకు పని దొరకవచ్చు.అయితే శాశ్వత ఉద్యోగాల విషయంలో వాస్తవ పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంటుంది. డేటా సెంటర్లలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా టెక్నికల్ నైపుణ్యాలు కలిగినవారే. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, డేటా సైంటిస్టులు వంటి ప్రత్యేక శిక్షణ పొందినవారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కాబట్టి మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే సంబంధిత విద్య, నైపుణ్యాలు ఉండాలి. కేవలం ప్రాజెక్టు రావడం మాత్రమే సరిపోదు.ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇలాంటి భారీ పెట్టుబడులు నగర అభివృద్ధికి దోహదం చేస్తాయి. రోడ్లు, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. దీని వల్ల ఇతర ఐటీ కంపెనీలు కూడా విశాఖపట్నం వైపు ఆకర్షితమయ్యే అవకాశం ఉంది. ఐటీ ఎకోసిస్టమ్ ఏర్పడితే పరోక్షంగా మరిన్ని ఉద్యోగాలు సృష్టించబడతాయి. హోటళ్లు, రవాణా, రెంటల్ హౌసింగ్ వంటి రంగాలు కూడా లాభపడతాయి.అయితే ఈ ప్రాజెక్టు నిజంగా ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎంతకాలంలో పూర్తి అవుతుంది, ఎంతమందికి ప్రత్యక్ష ఉద్యోగాలు ఇస్తుంది వంటి అంశాలు అధికారిక ప్రకటనలపై ఆధారపడి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తాల పెట్టుబడులు ప్రకటించినా, అవి దశలవారీగా అమలు అవుతాయి. కాబట్టి వాస్తవ లాభాలను అంచనా వేయాలంటే స్పష్టమైన వివరాలు అవసరం.మొత్తంగా చూస్తే, 11 బిలియన్ డాలర్ల ఏఐ డేటా సెంటర్ విశాఖపట్నానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టే. ఇది అవకాశాల తలుపులు తెరవగలదు. కానీ మన పిల్లలకు మంచి ఉద్యోగాలు రావాలంటే వారికి సరైన విద్య, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ అవసరం. ప్రభుత్వంతో పాటు విద్యాసంస్థలు, యువత కలిసి ముందడుగు వేస్తే ఈ పెట్టుబడి నిజంగా ఉపాధి అవకాశాలుగా మారే అవకాశం ఉంది.

# ఏపీలో కొత్త సోలార్ పార్కు

అనంతపురం, ఫిబ్రవరి 25,లక్ష్యం న్యూస్

ఏపీలో కొత్త సోలార్ పార్కు ఏర్పాటు కానుంది, శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో 200 మెగావాట్ల సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ ఈ సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయనుంది. పరిగి మండలం బీచుగానిపల్లితో పాటుగా ఆ సమీప గ్రామాలలో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో సోలార్ పార్క్ ఏర్పాటు కానుంది. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో 200 మెగావాట్ల సోలార్ పవర్ పార్కు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ ఈ సోలార్ పార్కును అభివృద్ధి చేయనుంది. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాల సాధన దిశగా ఈ సోలార్ పార్కు ఉపయోగపడనుంది. అలాగే పలువురికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. మరోవైపు యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ సంస్థ.. క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలోని బీచిగానిపల్లి , ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఈ సోలార్ పార్క్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు.మరోవైపు ఏటా 445 మిలియన్ యూనిట్ల క్లీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు ద్వారా 690 మందికి ప్రత్యక్షంగా. మరికొందరికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు చెప్తున్నారు. 1200 ఎకరాల విస్తీర్ణంలో ఈ సోలార్ పార్కు ఏర్పాటుకానుంది."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పునరుత్పాదక ఇంధన రంగంలో క్లీన్‌మాక్స్ సంస్థ పెట్టుబడిని స్వాగతిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అనుగుణంగా, పెద్ద ఎత్తున గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా రాష్ట్రాన్ని బలోపేతం చేస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఓ ప్రకటన విడుదల అయ్యింది.మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరవు పరిస్థితులు ఎక్కువ. దీంతో ఈ ప్రాంతం నుంచి అటు కర్నాటక, ఇటు హైదరాబాద్ ప్రాంతాలకు జనం వలస పోతుంటారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రోన్లు, ఏరోస్పేస్, సోలార్ పార్కులు ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు అటు కర్ణాటక రాజధాని బెంగళూరు, ఇటు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు మధ్యలో ఉండటంతో ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ఆసక్తి చూపుతున్నారు. జాతీయ రహదారి సౌకర్యం, సమీపంలోనే విమానాశ్రయాలు ఉండటంతో ఆసక్తి చూపుతున్నారు.

## విజయవాడవాసులకు పండగే..

# కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు, 11 రూట్‌లలో పరుగులు

**విజయవాడ, ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్**

ఏపీకి కేంద్రం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద విద్యుత్ బస్సులు కేటయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బస్సుల్లో విజయవాడకు ఏకంగా 100 బస్సుల్ని కేటాయించారు. అయితే ఈ బస్సులు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులు మొత్తం 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొస్తోంది. ప్రధాన నగరాలకు ఈ బస్సుల్ని కేటాయించారు.. అయితే విజయవాడకు కూడా భారీగా బస్సుల్ని కేటాయించారు. విజయవాడకు మొత్తం 100 బస్సులు కేటాయించారు.. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేయనున్నారు. ఈ బస్సులకు సంబంధించిన ఒప్పందం కూడా పూర్తి చేయగా.. మరో ఆరు నెలల్లో బస్సులు విజయవాడలో పరుగులు తీయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.విజయవాడ నగరంలో మొత్తం 400 బస్సు?లు ఉన్నాయి.. అయితే కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. పాత బస్సుల్ని పక్కన పెడతారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులతో దాదాపుగా 7వేల లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుంది.. కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. విద్యాధరపురం డిపోలో ఈ బస్సుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాదు విద్యాధరపురం డిపోను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేటాయిస్తున్నారు.. అక్కడ ఉన్న బస్సుల్ని పొరుగున ఉన్న డిపోలకు తరలిస్తారు.. ఉద్యోగుల్ని కూడా అక్కడికి పంపిస్తారని చెబుతున్నారు.విద్యాధరపురం డిపోలో అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.12.5 కోట్లు కేటాయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం సబ్ స్టేషన్ (6,000 కేవీ), ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తారు. మొత్తం 20 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాయింట్‌లో ఐదు బస్సుల్ని ఛార్జ్ చేసుకోవచ్చు. అయితే నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం సమకూరుస్తాయి. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతను పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. ఈ బస్సుల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 250 మంది డ్రైవర్లను పినాకిల్ సంస్థ సమకూరుస్తుంది. ఈ బస్సులకు సబంధించి అవసరమైన 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేయనుంది. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉంటాయి.. అలాగే ఉచిత బస్సు పథకం స్త్రీశక్తి కూడా వర్తిస్తుంది. విజయవాడకు కేటాయించిన మొత్తం 100 బస్సులు 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.

# ఏపీలో బీసీ రిజర్వేషన్లు

విజయవాడ, ఫిబ్రవరి 25,లక్ష్యం న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. శాసనసభలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలతోపాటు ఆహార పౌరసరఫరాలశాఖకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రాంట్ల కోసం అభ్యర్థనపై చర్చ తర్వాత చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే పై ఎంతో నమ్మకంతో ఓట్లేసి గెలిపించారు. ఆ నమ్మకాన్ని కాపాడుకోవాలి. వైసీపీ హయాంలో బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుంచి తగ్గించారు. మళ్లీ వాటిని పెంచడానికి ఏకసభ్య కమిషన్ వేశాం. నివేదిక రాగానే చట్టం చేసి అమలుచేస్తాం. బీసీల రక్షణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేశాం. వారిచ్చే నివేదికను అమలు చేస్తాం. బీసీ వర్గాల్లోని కొందరు తమను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలని కోరారు. వాటిని కేంద్రానికి పంపాం అని తెలిపారు.బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తాం. ప్రజాప్రతినిధులు ఏ పనిచేసినా, దాని ద్వారా బలహీనవర్గాల్ని ఎంతవరకు ఆదుకుంటున్నామన్న సంగతి దృష్టిలో ఉంచుకోవాలి. ఇది బలహీనవర్గాల ప్రభుత్వం. వారికి అన్నివిధాలా అండగా ఉంటాం అని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ 1996'97లో తొలిసారిగా టీడీపీ ప్రభుత్వమే తెచ్చింది. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కాపాడలేకపోయాయి. సుప్రీంకోర్టు అనుమతివ్వడంతో మళ్లీ ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దామాషా ప్రకారం సామాజిక న్యాయం చేశాం అని తెలిపారు.

తమ్ముళ్ల నిరాశ...

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా కేసులకు భయపడకుండా అప్పటి ప్రభుత్వాన్ని ఎదిరించిన వారికి నేడు అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు కూడా గుర్తింపు లేదని కార్యకర్తలు వాపోతున్నారు. మాజీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి కూడా చంద్రబాబు, లోకేశ్ లు కేవలం పాలనపై దృష్టి పెట్టకుండా పార్టీ క్యాడర్ గురించి ఆలోచిస్తే మంచిదని ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అనేక మంది పార్టీకి చెందిన కార్యకర్తల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇతర పార్టీల నుంచి ఎన్నికలకు ముందు వచ్చిన వారికి ఉన్న గుర్తింపు గత ఐదేళ్లు జెండా మోసిన వారికి ఎక్కడుందంటూ సోషల్ మీడియాలో క్యాడర్ ప్రశ్నిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అభిమానిని అని చెప్పుకుని ముందు వరుసలో నిలబడిన చాలామంది అధికారంలో ఉండగా దూరం అవుతున్నారు. అంతే కాదు వారంతా టీడీపీ అని చెప్పుకునేందుకు ఇష్టపడటం లేదు. 2014 లో పార్టీ పిలుపు అందుకొని సమైక్య రాష్ట్రం కోసం పోరాటం, విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో కేసీఆర్ ను సోషల్ మీడియాలో ఉతికి ఆరేయడం, జగన్ బ్యాచ్ దృష్టిలో పడి వాళ్ళ అరాచకాలను ఎదుర్కోవడానికి అనేక తిప్పలు పడ్డ వారంతా నేడు సైలెంట్ అయ్యారు. వారిని స్థానిక ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడంతో పాటు వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్య ఇవ్వడాన్ని కూడా తప్పుపడుతున్నారు. కార్యకర్తల సమావేశంలో తాము చంద్రబాబుతో నేరుగా ఫిర్యాదు చేయాలన్నా కొందరు అడ్డుకుంటున్నారంటున్నారు.2014 నుండి టీడీపీ ప్రభుత్వం లో ఏమాత్రం ప్రతిఫలం ఆశించకుండా పనిచేసిన వారు నేడు నాయకత్వానికి కనిపించకుండా పోవడం పట్ల ఆవేదన చెందుతున్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసుకుని మరీ పార్టీని ముందుకు నడిపించినా అధికారంలోకి వచ్చినా ఏ మాత్రం ప్రయోజనం లేదని అంటున్నారు. 2019 చాప కింద నీరులాగా ప్రజల్లో నెగటివ్ టాక్ తో టీడీపీ ఓడిపోయింది. అయిదేళ్లు పార్టీ కోసం నిలబడిన వాళ్ళకు కేసులు , అప్పులు మిగిలాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో త్యాగాలు చేసిన కార్యకర్తలు, అభిమానులు కనుమరుగు అయిపోయారని వారు నెట్టింట ఆవేదన చెందుతున్నారు. అగ్రనేతల దృష్టిలో ఉన్న కొద్ది మందికి కార్పోరేషన్ల పదవులు దక్కాయని, మిగిలిన వారికి రిక్త హస్తాలు చూపుతున్నారంటున్నారు. మరి తమ్ముళ్ల ఆవేదన ఇప్పటికైనా పార్టీ అగ్రనాయకత్వం చెవికి చేరుతుందా? లేదా? అన్నది చూడాలి.

# మలుపులు తిరుగుతున్న కస్టోడియల్ టార్చర్

గుంటూరు, ఫిబ్రవరి 25,లక్ష్యం న్యూస్

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఏ6గా అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఏపీ పోలీసులు పట్నాకు వెళ్లి అరెస్ట్ చేశారు. అయితే ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై ఏపీకి తీసుకురావడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. బిహార్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు వారెంట్, కేసు వివరాలు చెప్పకుండా సునీల్ నాయక్‌ను ఎలా అరెస్టు చేస్తారని బిహార్ హైకోర్టు ప్రశ్నించి..టాన్సిట్ వారెంట్ జారీకి నిరాకరించినట్లు చెబుతున్నారు.ఇక నిందితుడు సునీల్ నాయక్ అరెస్టు సమయంలో పట్నాలో హైడ్రామా చోటుచేసుకుందని కూడా తెలుస్తోంది. బిహార్‌లో ఐజీగా పనిచేస్తున్న సునీల్ నాయక్ గత ప్రభుత్వంలో డిప్యుటేషన్‌పై ఏపీలో పనిచేశారు. ఏపీ సీఐడీ డీఐజీగా ఆయన పనిచేసిన సమయంలో నాటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అరెస్టు జరిగింది. అప్పుడు రఘురామపై కస్టోడియల్ టార్చర్ జరిగినట్లు 2024లో కేసు నమోదైంది. ఆ కేసు బేస్‌గా అధికారులపై చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తున్నారు పోలీస్ అధికారులు.సీఐడీ మాజీ చీఫ్, ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై ఇప్పటికే సస్పెన్షన్ వేటు పడింది. ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడంతో పాటు మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులో ఆయనపై అభియోగాలు ఉన్నాయి. 2020 నుంచి 2024 మధ్య పీవీ సునీల్ కుమార్ ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారనే ఆరోపణలు ఉన్నాయి. సీఐడీ చీఫ్‌గా ఉన్నప్పుడు సునీల్‌కుమార్ సామాన్య ప్రజల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి, కస్టడీలో చిత్రహింసలకు పెట్టారని..పలువురు బాధితుల ఫిర్యాదుల ఆధారంగా..ఓ హైకోర్టు న్యాయవాది కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలోనే సునీల్‌ను సస్పెండ్ చేసిన ఏపీ సర్కార్..రఘురామతో పాటు పలువురిని కస్టోడియల్ టార్చర్ పెట్టారన్న అలిగేషన్స్‌పై విచారణకు చేయిస్తుంది. సేమ్‌టైమ్ సునీల్ కుమార్‌పై అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. రఘురామకృష్ణరాజును వేధించిన కేసు, అగ్రిగోల్డ్ కేసు ఫేస్ చేస్తుండటంతో ఆయన సస్పెన్షన్‌ను కంటిన్యూ కొనసాగిస్తూ వస్తోంది ప్రభుత్వం.

విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్

రఘురామ కృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో..ఆయనను విచారించినప్పుడు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉన్న విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. పలుసార్లు విచారణకు హాజరైన విజయ్‌పాల్..విచారణకు ఏ మాత్రం సహకరించకపోవడంతో అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు చెప్పారు పోలీస్ అధికారులు. అప్పటి ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సునీల్ కుమార్, సునీల్ నాయక్, విజయ్‌పాల్ రెచ్చిపోయారని..రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెడుతూ లైవ్ వీడియో చూయించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో లేటెస్ట్‌గా సునీల్ నాయక్ అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. కోర్టు టాన్సిట్ వారెంట్ ఇస్తే కస్టడీలో సునీల్ నాయక్ చెప్పే వివరాల ఆధారంగా..సస్పెన్షన్‌లో ఉన్న మాజీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేయడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. తర్వాత విజయ్‌పాల్, సునీల్‌ను విచారించి ..రఘురామ కృష్ణరాజును టార్చర్ చేయాలని చెప్పిందెవరు.? ఎవరి ఆదేశాలతో ఆయనను చిత్రహింసలు పెట్టారనే దానిపై వివరాలు సేకరించే అవకాశం ఉందంటున్నారు.అంతేకాదు టార్చర్ పెడుతున్నట్లు లైవ్ వీడియో ఎవరికి చూయించారనే దానిపై కూడా ఆరా తీసే చాన్స్ ఉందని చెబుతున్నారు. ఒకవేళ సునీల్ అరెస్ట్ అయితే మాత్రం ఈ వ్యవహారం అప్పటి ప్రభుత్వ పెద్దల వరకు వెళ్తుందన్న ప్రచారం జరుగుతోంది. ఇలా అప్పుడు విజయ్‌పాల్..ఇప్పుడు సునీల్ నాయక్..నెక్ట్స్ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ఆ తర్వాత ఎవరు తమ వంతు వస్తుందోనన్న టెన్షన్ కొనసాగుతోంది. అప్పుడు కీలకంగా పనిచేసిన అధికారులు కూడా ఎప్పుడు తమ మెడకు ఉచ్చు బిగుసుకోబోతోందోనని టెన్షన్ పడుతున్నారట. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి మరి.

# ఆ ఇద్దరికి ఇన్విటేషన్ మిస్

హైదరాబాద్, ఫిబ్రవరి 25, లక్ష్యం న్యూస్

ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కానీ రీతిలో గొప్ప సినిమాలను తీయగలిగే కెపాసిటి ఉన్న దర్శకులు చాలామంది ఉన్నారు. అయినప్పటికి కొంతమందికి మాత్రమే ఇండస్ట్రీలో చాలా మంచి గుర్తింపైతే వచ్చింది?ఇక స్టార్ హీరోలుగా వెలుగొందుతున్న వాళ్లు సైతం ఆయా దర్శకుల డైరెక్షన్లో నటించి భారీ విజయాలను సాధించారు. ముఖ్యంగా సందీప్ రెడ్డివంగ ? విజయ్ దేవరకొండ కాంబినేషన్లో వచ్చిన 'అర్జున్ రెడ్డి' సినిమాకి భారీ రెస్పాన్స్ వచ్చింది. ఈ ఒక్క సినిమాతోనే విజయ్ స్టార్ హీరోగా మారిపోయాడు? ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ రష్మిక మందాన పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. ఫిబ్రవరి 26వ తేదీన వీళ్ళ పెళ్లి రాజస్థాన్ లోని ఉదయపూర్ లో జరుగుతుంది. అయితే వీళ్ళ పెళ్లికి పెద్దగా అతిథులు ఎవరు హాజరవ్వకపోతుండడం విశేషం? ఇక ఇండస్ట్రీలో ఉన్న సెలెబ్రిటీలు, సినిమా హీరోలు రాజకీయ నాయకులను హైదరాబాద్లో ఎరుపు చేసిన రిసెప్షన్ ని పిలిచినట్టుగా తెలుస్తుంది. ఇక మార్చి 4వ తేదీ ఈ రిసెప్షన్ ఉండబోతుందట. ఈ ఫంక్షన్ కి ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలందరు రావాలని వాళ్లందరికీ ఇన్విటేషన్ అందినప్పటికి నానికి అలాగే నిఖిల్ కి మాత్రం ఇన్విటేషన్ అయితే ఇవ్వలేదట.కారణం ఏంటి అంటే నాని విజయ్ దేవరకొండకు మధ్య కొన్ని విభేదాలు ఉన్నాయని అందువల్ల వాళ్ళిద్దరూ ప్రస్తుతం మాట్లాడుకోవడం లేదని వార్తలైతే వస్తున్నాయి. ఇక నిఖిల్ సైతం అర్జున్ రెడ్డి సినిమా వచ్చినప్పుడు విజయ్ దేవరకొండ మీద కొన్ని కామెంట్లయితే చేశాడు.దాంతో అతనిని కూడా తను పక్కన పెట్టినట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం వీళ్లిద్దరి మధ్య కూడా మాటలైతే లేవట. ఇక వీళ్ళిద్దరితో పాటుగా విజయ్ ఇంకెవరికి ఇన్విటేషన్ ఇవ్వలేదనే విషయం మీద క్లారిటీ రావాల్సిన అవసరమైతే ఉంది. మొత్తానికైతే వీళ్ళిద్దరికీ ఇన్విటేషన్ రాలేదన్న న్యూస్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తున్నారు.ఇక ఏది ఏమైనా కూడా విజయ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే స్టార్ హీరోగా ఎదుగుతున్నాడు. కాబట్టి తను ఎలాంటి బేషజాలు లేకుండా తన తోటి హీరోలందరితో బాగుంటూనే అతని సినిమా కెరియర్ బాగుంటుందని మరి కొంతమంది సినిమా మేధావులు చెబుతున్నారు?

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO